


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 30-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 46 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## జాతి సమైక్యత కోసం ఐక్యత పరుగు

విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా పరిగణించింది. ఈ సందర్భంగా సర్ధార్ వల్లభభాయ్ పటేల్ 142వ జయంతిని యూనిటీ రన్ గా ( ఐక్యత పరుగు), అక్టోబర్ 31 ఉదయం 7 గంటలకు ఆర్‌కే బీచ్ వద్ద ఉన్న కాళీమాత గుడి వద్ద నుండి ఏర్పాటు చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర నాయకత్వంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పార్లమెంట్ సభ్యులుఎంపీ హరి బాబు, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు పాల్గొననున్నారు.

భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడైన ప్రముఖుడిగా పేరుపొందారు. సర్ధార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాజకీయ పార్టీలకు అతీతంగా జరుపుతున్న యూనిటీ రన్ ( ఐక్యత పరుగు) లో విద్యార్థులు మరియు ప్రజలు అందరూ కూడా పాల్గొని నివాళి అర్పించాలని భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షుడు కోరారు.

## రాహుల్ వస్తున్నారు..

### 9న మహబూబాబాద్‌లో గిరిజన గర్జన



హైదరాబాద్ : అంశాలవారీగా తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉధృతం చేసిన కాంగ్రెస్ పార్టీ నవంబర్ 9న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న ఆ సభకు కాంగ్రెస్ గిరిజన గర్జన పేరును ఖరారుచేసినట్లు పార్టీ వర్గాలు ఆదివారం ప్రకటించాయి.

***రాహుల్ హాజరు***

మహబూబాబాద్‌లో కాంగ్రెస్ గిరిజన గర్జన సభకు ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు తరువాయి 2లో

● భారతదేశం

## శాంతి, ఐక్యతకు చిహ్నం

- సోదర భావ సంకేతానికి నాంది
- దేశ సైనికుల సేవలు మరువలేనివి
- చిన్నారులే నవ భారతానికి లీడర్లు
- ఖాదీ, హస్తకళల విక్రయాలు పెరగాలి
- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : భారతదేశం ఎల్లప్పుడూ శాంతి, ఐక్యత, సోదరభావానికి చిహ్నమని.. ఆ సందేశాన్ని ప్రపంచానికి ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన్ కీ బాత్‌లో భాగంగా మోదీ మాట్లాడారు. గురేజ్ సెక్టార్‌లో సైనికులతో దీపావళి జరుపుకోవడం మరిచిపోలేని అనుభూతి అని తెలిపారు. దేశ రక్షణ కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న సైనికుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి శాంతి బలగాల్లో మన సైనికులు కీలక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు. ఐరాస తరువాయి 2లో

## భారత సైన్యానికి త్వరలో కొత్త ఆయుధాలు

న్యూఢిల్లీ : ఆయుధాల సేకరణలో భారీ ప్రణాళికకు భారతీయ సైన్యం ఆమోదం తెలిపింది. పదాతి దళం ఆధునికీకరణకు రూ.40 వేల కోట్లు వెచ్చించేందుకు నిర్ణయించింది. కొత్తగా తేలికపాటి మెషిన్ గన్స్, బ్యాటిల్ కార్బైన్స్, రైఫిల్స్ భారీగా కొనేందుకు నిశ్చయించింది. 7 లక్షల రైఫిల్స్, 44,000 లైట్ మెషిన్ గన్స్, 44,600 కార్బైన్ ఆటో రైఫిల్స్ కొనేందుకు ఆమోదం తెలిపింది. దీనికి రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం కూడా లభించింది. వీటి కొనుగోలుకు ప్రక్రియను ప్రారంభించడంతోపాటు లైట్ మెషిన్ గన్స్ వంటి చిన్న తరహా ఆయుధాల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ)ను ఆదేశించింది.

## శబరిమలకు 156 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్: శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి సిద్ధమవుతున్న తెలుగు రాష్ట్రాల అయ్యప్ప భక్తులకు శుభవార్త. యాత్రికుల రద్దీ దృష్ట్యా శబరిమలకు 156 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. నవంబర్ 10 నుంచి జనవరి 18 మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ, నిజామాబాద్, కరీంనగర్, సిర్పూర్ కాగజ్‌నగర్, ఆదిలాబాద్ నుంచి ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుపతి, కాకినాడ, విజయవాడ, మచిలీపట్నం, నరసాపూర్ నుంచి ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే నడపనుంది.

## రేవంత్‌కు స్వాగతం : దానం



హైదరాబాద్ : టీడీపీ శాసనసభ్యత్వానికి రాజీనామా చేసిన రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలోకి చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి దానం నాగేందర్ అన్నారు. ఈ విషయంలో హైకమాండ్ ఆదేశించినట్లే తాము నడుచుకుంటామన్నారు. రాష్ట్ర చరిత్రలోనే రైతులకు సంకెళ్లు వేయించిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదేనని విమర్శించారు.

### ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నట్లయితే

## మూలధన సాయమెందుకు?

### మాజీ ఆర్థికమంత్రి చిదంబరం



న్యూదిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నట్లయితే రూ.6లక్షల కోట్లతో భారత్‌మాల కార్యక్రమాన్ని ఎందుకు చేపడుతున్నారు? బ్యాంకులకు మూలధనాన్ని ఎందుకు సాయం చేస్తున్నారు? అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థికమంత్రి చిదంబరం కేంద్రాన్ని ప్రశ్నించారు. పెద్దనోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశాయని ఓ ఇంటర్వ్యూలో అన్నారు.

2004 నుంచి 2009 మధ్య భారత వృద్ధి రేటు తరువాయి 2లో

## ఆధార్ మరింత కట్టుదిట్టం

న్యూఢిల్లీ : ఆధార్ నమోదు, నవీకరణ విధానాన్ని మరింత కట్టుదిట్టం చేసేందుకు యూఐడీఏఐ (భారతదేశ విశిష్ట గుర్తింపు సంస్థ) సమాయత్తమవుతోంది. ఈ పనులను చేసే అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ విధానంలో సంతకం చేసేవిధంగా చర్యలు తీసుకోబోతోంది. బయోమెట్రిక్, ఇతర సమాచార సేకరణ చుట్టూ నెలకొన్న భద్రతాపరమైన ఆందోళనను పరిష్కరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. యూఐడీఏఐ సీఈఓ అజయ్ భూషణ్ పాండే ఈ వివరాలను తెలిపారు.

బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి ఆధార్ వివరాలను సేకరించేటపుడు, తమ బయోమెట్రిక్ సంతకం తరువాయి 2లో

### రేవంత్ మరో సంచలన నిర్ణయం

## గన్‌మెన్ల సరెండర్

- పార్టీ ఫిరాయింపుదారులకు రేవంత్ ఝలక్!
- టీడీపీకి రాజీనామా కేసీఆర్ పతనానికి నాంది
- కేసీఆర్‌కు వ్యతిరేకంగా పునరేకీకరణ జరగాలి
- కొడంగల్‌లో తన అనుచరులతో సమావేశం



హైదరాబాద్: టీటీడీపీని ఓ కుదుపు కుదిపిన రేవంత్‌రెడ్డి మరో నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఆయన తనకు ప్రభుత్వం కేటాయించిన గన్‌మెన్లను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అనుకున్న వెంటనే ఆయన గన్‌మెన్లను సరెండర్ చేయడానికి వికారాబాద్ వెళ్లారు. అక్కడ ఎస్పీ కార్యాలయంలో ఆర్ఐ క్రాంతి కుమార్‌కు గన్‌మెన్ల సరెండర్ లేఖను అందించి, గన్‌మెన్లను అప్పగించారు.

కొడంగల్‌లో తన అనుచరులతో సమావేశం

శనివారం టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రేవంత్ రాజీనామా చేసిన విషయం తెలిసింది. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన రేవంత్ ఆదివారం కొడంగల్‌లో తన అనుచరులతో సమావేశం అయ్యారు. తన భవిష్యత్ కార్యాచరణపై వారితో సంప్రదింపులు జరిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న టీఆర్ఎస్‌పై అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా పునరేకీకరణ జరగాల్సిన అవసరం ఉందని రేవంత్ అభిప్రాయపడ్డారు. సోమవారం జలవిహార్‌లో మద్దతు దారులు, అభిమానులతో రేవంత్ సమావేశం కానున్నారు. తన మనసులో మాటను సోమవారం హైదరాబాద్‌లో మీడియాకు వివరిస్తానని తరువాయి 2లో




## టేకిట్ ఈజీ




బళ్లు ఓడలు.. ఓడలు బళ్లు ఔతాయంటే ఇదేనేమో మరి!!

## వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా విశాఖ ప్రజలకు స్ట్రోక్‌పై అవగాహన

### అపోలో హాస్పిటల్స్ యాజమాన్యం




విశాఖపట్టణం: ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 29ని వరల్డ్ స్ట్రోక్ డేగా జరుపుకుంటారు. రోజు రోజుకి స్ట్రోక్ సంఘటనలు పెరిగిపోతూ అనేకమంది ప్రజలు తమ చిన్న వయస్సులోనే దీనిబారిన పడుతున్న ప్రస్తుత పరిస్థితులలో, ఈ రోజు ఎంతో ప్రాముఖ్యతను కలిగివున్నది. ఇదెంతో అత్యవసరమని భావిస్తూ, తరువాయి 2లో

# దొంగను పట్టుకోవడానికి ప్రాణాలకు తెగించి..



పనాజీ : ఓ దొంగ ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించాడు. చోరీకి యత్నిస్తుండగా సెక్యూరిటీ గార్డు అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశాడు. దొంగ అతని తలపై సుత్తితో దాడి చేశాడు.మరోవె%పు రక్తమోడుతున్నా సెక్యూరిటీ గార్డు మాత్రం అతన్ని పట్టుకునేందుకే చివరి వరకూ తీవ్రంగా యత్నించాడు. ఈ ఘటన గోవాలోని పనాజీలో చోటుచేసుకుంది.

పనాజీలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఏటీఎంలోకి ఓ ముసుగు దొంగ ప్రవేశించాడు. చోరీకి ప్రయత్నిస్తుండగా వెంటనే గుర్తించిన గార్డు అతన్ని పట్టుకోవడానికి యత్నించాడు. అయితే దొంగ తన వద్ద ఉన్న సుత్తితో గార్డు తలపై కొట్టాడు. అయినా గార్డు దొంగను నిలువరించే ప్రయత్నం చేశాడు. ఇలా పది పదకొండు సార్లు సుత్తితో విచక్షణారహితంగా తలపై కొట్టినప్పటికీ.. ఆ గార్డు అతన్ని దొరకబుచ్చుకునేందుకు యత్నించాడు. అయితే తలకు గాయమై రక్తం కారడంతో గార్డు కిందపడిపోయాడు. చివరికి దొంగ ఆ సుత్తిని కింద పడేసి అక్కడి నుంచి పారిపోయాడు. తర్వాత సుత్తి పట్టుకొని దొంగ వెంట గార్డు పరుగెత్తాడు. ఈనెల 27న జరిగిన ఈ ఘటన దృశ్యాలు ఏటీఎం కేంద్రంలో అమర్చిన సీసీటీవీలో రికార్డయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ వీడియోను సామాజికమాధ్యమాల్లో పెట్టగా వె%రల్‌గా మారింది. పలువురు ఆ సెక్యూరిటీ గార్డు ధైర్యసాహసాలను మెచ్చుకుంటూ పోస్టులు పెడుతున్నారు.

# మైనార్టీల రిజర్వేషన్ల అమలుకు నిరాహార దీక్ష




భగత్‌నగర్: ముస్లిం, క్రిష్టియన్, సిక్కు మైనార్టీలకు సబ్‌ప్లాన్ చట్టం చేసి, 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ మైనార్టీ సబ్ ప్లాన్, 12శాతం రిజర్వేషన్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో కరీంనగర్‌లోని జిల్లా కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.ముకుందరెడ్డి ప్రారంభించారు. ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వసీం మహ్మద్, జి.సత్యంలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు మైనార్టీలకు రిషర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, తీరా 4 సంవత్సరాలు గడుస్తున్నా రిజర్వేషన్లు అమలు చేయటం లేదన్నారు. శిబిరానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కె.రాంగోపాల్‌రెడ్డి మద్దతు తెలిపారు.ఎం.ఎ.మతిన్, ఎం.ఎస్.అబ్దుల్లా, సాజిద్ బాయ్, బాబుబాయ్, మగ్దూం అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలను ఉధృతం చేయాలి

కడప : పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించుకునేంత వరకూ ఉద్యమాలను ఉద్ధ ృతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర కో-ఛైర్మన్ జీవీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాసనసభా నియోజవర్గ కేంద్రాలలో నవంబరు 3, 4 తేదీలలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. స్థానిక డీసీఈబీ హాలులో జిల్లా ఫ్యాప్టో నాయకుల సమావేశం జరిగింది. అనంతరం సీపీఎస్ రద్దు, ధర్నా, భవిష్యత్ కార్యచరణకు సంబంధించి రూపొందించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందరరేగా జీవీ నారాయణరెడ్డి మాట్లాడుతూ 2004 సెప్టెంబరు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పింఛను విధానాన్ని అమలు చేయడంతో 1,84,000 మంది సీపీఎస్ పరిధిలోకి వచ్చి సామాజిక భద్రత కోల్పోయారన్నారు. ప్రతినెలా జీతంలో పదిశాతం సీపీఎస్ కోసం చెల్లించినా ఎంత పింఛన్ వస్తుందనేది ఖచ్చితంగా తెలియదన్నారు. ఐదు సంవత్సరాలు మాత్రమే అధికారంలో ఉండే ప్రజా ప్రతినిధులకు పింఛను చెల్లిస్తూ 30 సంవత్సరాలకు పైగా ఉద్యోగం చేసిన ఉద్యోగులకు పింఛను లేకపోవడం దారుణమన్నారు. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్, సెక్రటరీ జనరల్ రఘునాథరెడ్డి, విజయకుమార్‌లు మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ ప్రభుత్వమంటున్న రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఆచరణలో దాన్ని నిరూపించాలన్నారు. ప్రజా ప్రతినిధులు శాసనసభలో తమ వాణిని వినిపించి సీపీఎస్ రద్దు కోసం శాసనసభలో తీర్మాణం చేయాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా బాధ్యులు రామసుబ్బరాజు, శివార్జున, వెంకటరామిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు 299 కేంద్రాలు: జేసి




ఏలూరు : జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ కాలంలో 12,42,477 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారని సంయుక్త కలెక్టర్ పి.కోటేశ్వరరావు చెప్పారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే ధాన్యాన్ని సకాలంలో విక్రయించుకునేందుకు అనువుగా నవంబరు 9వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 174, సహకార సంస్థ ఆధ్వర్యంలో 125 చొప్పున మొత్తం 299 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే ధాన్యాన్ని రైస్‌మిలర్లలకు సరఫరా చేసేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏ ప్రాంతంలో ఎక్కువ ధాన్యం పండుతుందో గుర్తించి అలాంటి ప్రాంతాల్లో ముందుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని చెప్పారు. డీఎస్‌వో సయ్యద్ యాసీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం కొండయ్య, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ సమావేశం లో పాల్గొన్నారు.

ఆహార భద్రత చట్టం అమలుపై సమీక్ష సమావేశాన్ని కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్-2 షరీఫ్ మాట్లాడుతూ ఆహార భద్రత చట్టంపై అధికారులు అవగాహన కల్పించుకుని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరాచేసే నిత్యావసర సరకుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీఈవో గంగాభవాని, ఐసీడీఎస్ పీడీ విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

# కెనెడా పార్లమెంట్‌లో సందడి చేసిన మాధవన్



సినిమా : నటుడు మాధవన్‌కు అరుదైన గౌరవం దక్కింది. కెనడా ప్రభుత్వం తమ పార్లమెంట్‌ను సందర్శించాల్సిందిగా ఆయనను ఆహ్వానించింది. ఇంకేం ఊహించని ఆ పిలుపునకు స్పందించిన మాధవన్ రయ్ మంటూ అక్కడ వాలిపోయాడు.

ఒట్టావాలో మన నటుడికి ఘన స్వాగతమే లభించింది. ఇండో-కెనెడియన్ మంత్రులైన బర్దిష్ చగ్గర్, నవదీప్ బెయిన్స్ మాధవన్‌కు దగ్గరుండి ఆయన్ని పార్లమెంట్‌కు తీసుకెళ్లారు. ఈ విషయాన్ని భారత హై కమిషనర్ వికాస్ స్వరూప్ తన ట్విట్టర్ ఖాతాలో తెలియజేశారు. లైబ్రరీ హాల్, సెనేట్ ఇలా మొత్తం పార్లమెంట్‌ను చక్కర్లు కొట్టిన మాధవన్ అక్కడి ప్రముఖులతో సరదాగా ఫొటోలు దిగి తన సోషల్ మీడియాలో అకౌంట్‌లలో పోస్ట్ చేశాడు. అందులో ఏకంగా హౌజ్ ఆఫ్ కామన్స్ స్పీకర్ చెయిర్‌లో కూర్చున్న మాధవన్ ఫొటో మాత్రం చాలా ప్రత్యేకంగా నిలిచింది. మాధవన్‌కు ఇచ్చిన ఆతిథ్యం గురించి కెనెడా మంత్రి షాంపైన్ ఎప్పటికప్పుడు విశేషాలు అందించగా.. అందుకు మాధవన్ కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో షాంపైన్ నేతృత్వంలోని ఓ బృందం వాణిజ్య ఒప్పందాల కోసం ముంబై రానుంది. ఈ నేపథ్యంలో వారిని మరోసారి కలుస్తానని మాధవన్ చెప్పారు. అన్నట్లు ఈ సీనియర్ నటుడు నాగ చైతన్య సవ్యసాచితో టాలీవుడ్ డెబ్యూకి రెడీ అవుతున్నట్లు ఆ మధ్య చెప్పకున్నాం.

# విద్యుదాఘాతంతో రూ.2లక్షల ఆస్తినష్టం

జమ్మికుంట : కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన మురహరి లక్ష్మీనారాయణ ఇంట్లో ఆదివారం ఉదయం విద్యుదాఘాతం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.2లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు పేర్కొన్నాడు. బాధితుడు లక్ష్మీనారాయణ భార్య, పిల్లలు వూరెళ్లగా ఆదివారం ఆయన ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలానికి వెళ్లాడు. ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం సంభవించి ఇంట్లోని గృహోపకరణాలు, బీర్వాలోని దుస్తులు, రూ. 40,000 నగదు కాలి బూడిదైనట్లు బాధితుడు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు.

# మంత్రి నారాయణను బర్తరఫ్ చేయాలి




కడప : ఎందరో తల్లులకు గర్భశోకం మిగిల్చిన మంత్రి నారాయణపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలి. అందుకు పూర్తి భిన్నంగా మంత్రివర్గంలో స్థానం కల్పించడం రాజ్యాంగ వ్యతిరేక చర్య. గవర్నర్ స్పందించి తక్షణమే బర్తరఫ్ చేయాలని రాయలసీమ విద్యార్థి వేదిక (రావివే) రాష్ట్ర కన్వీనర్ భాస్కర్, జిల్లా కన్వీనర్ నాగార్జున పేర్కొన్నారు. నారాయణ, శ్రీచైతన్య జూనియర్ కళాశాలల్లో చనిపోయిన విద్యార్థుల చిత్రాలతో రావివే ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు శుక్రవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. పాత కలెక్టరేట్ నుంచి కోటిరెడ్డికూడలి వరకూ ప్రదర్శనగా వచ్చి చేరుకుని అక్కడ విద్యార్థుల మృతికి నివాళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఇంత మంది విద్యార్థులను బలికొన్న విద్యాసంస్థలను నిషేధించడం ద్వారా మాత్రమే విద్యార్థుల మరణాలను ఆపగలుగు తామనీ అంతకుమించిన ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. కార్పొరేట్ కళాశాలల యాజమాన్యా లు కూడబెట్టిన వేలకోట్ల రూపాయల అక్రమ సంపదను ప్రస్తుతం రాజకీయాల్లో పెట్టుబడులు గా పెట్టి మొత్తం వ్యవస్థనే శాసిస్తున్నారని విమర్శించారు. ఇంటర్ బోర్డు వందశాతం నారాయణ, చైతన్య కనుసన్నుల్లోనే నడుస్తోం దని పేర్కొన్నారు. తప్పుడు ప్రకటనలు, ర్యాం కులు ప్రకటించి విద్యార్థులకు చేర్చుకుంటూ విద్య పేరుతో ర్యాంకుల పేరుతో హింసను కొనసాగిస్తున్నారనీ విద్యార్థులను బలికొంటున్నార ని తెలిపారు. కార్యక్రమంలో రావివే నాయకులు గంగరాజు, జగదీష్, శ్రీకాంత్, సుదర్శన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

ప్రొద్దుటూరు : సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలంటే పోలీసు శాఖతోనే అది సాధ్యమవుతుంది. అందుకే పోలీసు శాఖలో చేరాలని నిర్ణయించుకున్నా. సివిల్స్ వైపు ద ృష్టి సారించినా 2012లో గ్రూప్-1 పరీక్షల్లో ఉత్తీర్ణుడనై డీఎస్పీగా ఉద్యోగం పొందా. మొదట కర్నూలు జిల్లా ఆదోని డీఎస్పీగా విధులు నిర్వహించి ఇటీవల ప్రొద్దుటూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టా. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉంటే ఇష్టంతో చదివితే మనం ఎంచుకున్న ఏ ఉద్యోగాన్నైనా పొందవచ్చు' అని ప్రొద్దుటూరు డీఎస్పీ కొల్లు శ్రీనివాసులు తెలిపారు. పోలీసు శాఖ ద్వారా సేవ చేయడం అనేది తనకు సంతృప్తినిస్తోందంటున్న ఆయన తన ప్రస్థానాన్ని ఇలా పంచుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

## భారతదేశం శాంతి ఐక్యతకు చిహ్నం

శాంతి బలగాల్లో 18 వేల మందికి పైగా సైనికులు సేవలందించారని గుర్తు చేశారు. ప్రస్తుత ఐరాస శాంతి బలగాల్లో 7 వేల మంది సైనికులు సేవలందిస్తున్నారని తెలిపారు. సిస్టర్ నివేదిత 150వ జయంతి జరుపుకున్నామని చెప్పారు. శాస్త్రవేత్త సతీశ్ చంద్రబోస్ పరిశోధనలకు సిస్టర్ నివేదిత విస్తృతప్రచారం కల్పించారని గుర్తు చేశారు. దేశంలోని చిన్నారులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు మోదీ. చిన్నారులే రేపటి భారతదేశానికి లీడర్లు అని పేర్కొన్నారు. పదేళ్ల తర్వాత ఆసియా కప్‌ను హాకీ టీమ్ సొంతం చేసుకోవడం ఆనందంగా ఉన్న మోదీ.. హాకీ టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. షట్లర్ కిదాంబి శ్రీకాంత్ డెన్మార్క్ ఓపెన్ గెలిచి.. దేశం గర్వపడేలా చేశాడన్న మోదీ.. శ్రీకాంత్‌కు అభినందనలు చెప్పారు. ఈ నెల 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు మోదీ.

చేనేత ఉత్పత్తుల వినియోగం వల్ల పేదల జీవితాల్లో మార్పు వస్తుందని మోదీ పేర్కొన్నారు. యువత, మహిళలు ఖాదీ వస్త్రాలపై మొగ్గు చూపుతున్నారని తెలిపారు. దంతేరస్ రోజున ఖాదీ గ్రామోద్యోగ్ దుకాణంలో రూ. కోటి మేర విక్రయాలు జరిగాయని వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే ఖాదీ, హస్త కళల ఉత్పత్తుల విక్రయాలు 90 శాత మేర పెరిగాయని మోదీ పేర్కొన్నారు.

## రేవంత్ మరో సంచలన నిర్ణయం

రేవంత్ తెలిపిన విషయం తెలిసిందే.

పార్టీ ఫిరాయింపుదారులకు రేవంత్ ఝలక్!

మరోవైపు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు రేవంత్ గట్టి ఝలక్ ఇచ్చారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలోకి వెళ్లేవారు తప్పనిసరిగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని రేవంత్ మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌తో ఇప్పుడు అటు టీడీపీని ఇటు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారని పలువురు భావిస్తున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కూడా తమ పదవులకు రాజీనామా చేయాలనే డిమాండ్ ఇప్పుడు మరోసారి తెరపైకి వచ్చింది.

టీడీపీకి రాజీనామా కేసీఆర్ పతనానికి నాంది

కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ పార్టీకి, తనకు మధ్య ఆట మొదలైందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'ఓటుకు నోటు' కేసులో జైలుకు వెళ్లి, ఆపై బయటకు వచ్చిన రోజు చేసిన ప్రసంగంలో చెప్పిన మాటలనే, కార్యకర్తల ఎదుట రేవంత్ మరోసారి గుర్తు చేశారు. ఆట మొదలైందని జైలు నుంచి వచ్చినప్పుడే చెప్పినా... నిజమైన ఆట ఇప్పుడు మొదలైంది. ఫైనల్స్‌కు వచ్చేసింది. పీపుల్స్ ప్లాజాకు రండి. నక్లెస్ రోడ్డుమీద, హైదరాబాద్ నడిబొడ్డున, బుద్ధుడి ఎదురూగా నిర్ణయం తీసుకోనున్నా. ఆ నిర్ణయం ఈ రాష్ట్రంలో కేసీఆర్ పతనానికి నాంది పలకాలి. ఆ నిర్ణయం కేసీఆర్ దోపిడీని ఆపాలి అని కార్యకర్తల ఈలలు, కేరింతల మధ్య వ్యాఖ్యానించారు.

## ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నట్లయితే మూలధన సాయమెందుకు?

8.5 శాతంగా ఉండేదని 2014 తర్వాత వృద్ధి రేటులో తిరోగమనం మొదలైందని చిదంబరం అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని పదే పదే ఆర్థికమంత్రి జైట్లీ చెబుతున్నారని, అలాంటప్పుడు రూ.6లక్షల కోట్లతో భారత్‌మాల కార్యక్రమం ఎందుకు? బ్యాంకులకు మూలధనాన్ని ఎందుకు సమకూరుస్తున్నట్లు? అని ప్రశ్నించారు.

పెద్దనోట్ల రద్దు వల్ల దేశ వృద్ధిరేటు మందగించిందని చిదంబరం అన్నారు. ఈ చర్య వల్ల ఒరిగింది మాత్రం శూన్యమన్నారు. నల్లధనం ఏమాత్రం బయటపడలేదని, ఎప్పటిలాగానే పరిస్థితి ఉందని అన్నారు. దీనికి తోడు పెద్దనోట్ల రద్దు వల్ల చిన్న, మధ్య తరహా వ్యాపారులు చితికిపోయారని చెప్పారు. అదేవిధంగా జీఎస్టీని కూడా చిదంబరం తప్పుబట్టారు. ప్రస్తుతం అమల్లో ఉన్న జీఎస్టీలో వివిధ రకాల శ్లాబులు ఉన్నాయని, దీని జీఎస్టీ అని కాకుండా వేరే పేరుతో పిలవాలని వ్యాఖ్యానించారు.

ముంబయి-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు ప్రాజెక్టు చేపట్టడాన్నీ చిదంబరం తప్పుబట్టారు. ఈ ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసే బదులు, రూ.1కోటి చొప్పున ఒక్కో స్కూలుకు కేటాయించొచ్చని అన్నారు. విద్య, వె%ద్యం, ఉద్యోగం వంటివి మన ప్రాధాన్యాంశాలని చెప్పారు. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే అందులో ఎంత మంది ప్రయాణిస్తారు? అని ప్రశ్నించారు. పౌరులందరినీ సమానంగా చూడాలని సూచించారు.

## ఆధార్ మరింత కట్టుదిట్టం

చేసేందుకు తగిన విధానాన్ని త్వరలోనే ప్రవేశపెడతామని అజయ్ భూషణ్ చెప్పారు. నమోదు, నవీకరణ అత్యధికంగా బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనే జరుగుతాయన్నారు. వీటిలో కూడా ఈ పనులను నిర్వహించే అధీకృత సిబ్బంది తమ బయోమెట్రిక్ సంతకాలను చేయవలసి ఉంటుందని తెలిపారు. జనవరి నాటికి దీనికి సంబంధించిన యంత్రాంగాన్ని ప్రవేశపెడతామని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లు నిర్వహించే ఆధార్ నమోదు కేంద్రాలను పురపాలక సంఘాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలకు మార్చాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకులకు జారీ చేసిన ఆదేశాల్లో కనీసం ప్రతి 10 బ్యాంకు శాఖలకు ఒక శాఖలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొంది.

## వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా విశాఖ ప్రజలకు స్ట్రోక్‌పై అవగాహన

అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మరియు ప్రపంచస్థాయికి చెందిన మౌలిక సదుపాయాలను కలిగివున్న అపోలో హాస్పిటల్స్ విశాఖపట్టణం, స్ట్రోక్ సంభవించేందుకు గల కారణాలు, నివారణ మరియు స్ట్రోక్‌కు చికిత్స తీసుకున్న తరువాత తీసుకోవలసిన సంరక్షణ చర్యలపై విశాఖపట్టణం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా డా॥ సందీప్ చచ్‌రత్, రీజినల్ సిఇఒ, అపోలో హాస్పిటల్స్ - ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మాట్లాడుతూ, "అపోలో హాస్పిటల్స్ విశాఖపట్టణం న్యూరోసైన్సెస్‌లో ఒక అత్యుత్తమైన కేంద్రం మరియు ఇక్కడ అత్యాధునికమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అపోలో హాస్పిటల్స్, విశాఖపట్టణం డా॥ మధుసూధన్ బాబు, డా॥ రాజేష్ వెంకట్, డా॥ సత్యవరప్రసాద్, డా॥ ఆనంద్ మహాపాత్ర మరియు డా॥ హర్షవర్ధన్ వంటి ప్రముఖ వైద్యుల బృందాన్ని కలిగివుంది. అంతేకాకుండా అపోలో హాస్పిటల్స్, హెల్త్‌సిటీ, విశాఖపట్టణంలో అంకితభావం కలిగిన ఐసియూ మరియు స్ట్రోక్ యూనిట్‌లతో పాటు రోజులో ఇరవైనాలుగు గంటలు అందుబాటులో ఉండే కన్సల్టెంట్లను కలిగివున్న న్యూరో బృందం మరియు అత్యుత్తమ స్ట్రోక్ మేనేజ్‌మెంట్ & ట్రామా కేర్ సర్వీస్ ఆంధ్రప్రదేశ్ అంతటికి అందుబాటులో ఉంది." అని అన్నారు.

స్ట్రోక్ అనేది మరణానికి దారితీసే కారణాలలో ఒకటి. భారతదేశంలో ప్రతి 1,00,000 మంది జనాభాలో 200 మంది దీని బారిన పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో అవగాహనను కలిగించేందుకు 29 అక్టోబర్ 2017న వరల్డ్ స్ట్రోక్ డేను జరుపుకుంటున్నారు. ప్రాథమికంగా స్ట్రోక్‌ను ఇస్కెమిక్ స్ట్రోక్ మరియు హెమోరేహజిక్ స్ట్రోక్‌గా విభజించడం జరిగింది. ఇస్‌కెమిక్ స్ట్రోక్‌ను ట్రాన్సియంట్ ఇస్‌కెమిక్ ఎటాక్స్ (టిఐఎ) అనే ఉపవిభాగంగా విభజించడం జరిగింది, ఎంబొలిక్ స్ట్రోక్ అనగా మెదడులోని రక్త నాళంలో థ్రొంబస్ (రక్తం గడ్డకట్టడం) జరుగుతుంది. టిఐఎ ఏర్పడిన రోగులకు ప్రారంభ దశలో ఉన్నట్లయితే మేము ప్రభావవంతగా చికిత్సను అందించి తిరిగి సాధారణ స్థాయికి తీసుకువస్తాం. టిఐఎలో ఉన్నప్పుడు థ్రొంబొలసిస్ ద్వారా స్ట్రోక్‌ను సాధారణ స్థితికి తీసుకురావచ్చు మరియు అపోలో హాస్పిటల్స్, విశాఖపట్టణంలో టిఐఎ రోగులకు మేము అత్యంత ప్రభావవంతగా చికిత్సను అందించడమే కాకుండా రోగిని స్ట్రోక్ పరిస్థితి నుండి తిరిగి సాధారణ స్థితికి తీసుకువస్తాం అని డా॥ మధుసూధన్ బాబు, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్, అపోలో హాస్పిటల్స్ విశాఖపట్టణం అన్నారు.

"వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా, అపోలో హాస్పిటల్స్ విశాఖపట్టణం, స్ట్రోక్ నివేదికకు సంబంధించిన ప్రొఫైల్ చెకప్‌ను తగ్గింపు ధరతో కేవలం రూ.3,000/-లకే అందిస్తున్నది, ఇది దాదాపు 50% డిస్కౌంట్‌తో సమానం. ఎమ్ఆర్ఐ బ్రెయిన్ స్కాన్ (ప్లెయిన్)ను రూ. 2,500/-లకు, సిటి బ్రయిన్ స్కాన్‌ను (ప్లెయిన్)ను రూ.1,000/-లకు అందిస్తున్నది. ఈ తగ్గింపు సదుపాయం 2017 నవంబర్ నెల మొత్తం అందుబాటులో ఉంటుందని" డా॥ సందీప్ చత్‌రత్, రీజినల్ సిఇఒ, అపోలో హాస్పిటల్స్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా అన్నారు.

స్ట్రోక్ రాకుండా నివారించడంలో ఆహారం మరియు వ్యాయామాలు కీలక పాత్రను పోషిస్తాయి. పోషకాలతో నిండిన కూరగాయలు, పండ్లు, సలాడులు, అధిక పీచు పథార్దం కలిగిన ఆహారం, వారానికి రెండు సార్లు చేపలు, కోడి మాంసం, స్కిన్‌లెస్ మాంసం తినడం, ఆలివ్ నూనెను ఉపయోగించడం, నెయ్యిని పరిమితం చేయడం మరియు ఉప్పును తక్కువగా తీసుకోవడం వంటి వాటితో పాటు వారంలో కనీసం 5 రోజుల పాటు 45 నిమిషాలు వేగంగా నడవడం వంటివి సిఫార్సు చేయబడిన సూచనలు. అపోలో హాస్పిటల్స్‌కు మొట్టమొదటి (1066) జిపిఎస్ సదుపాయం కలిగిన ఐసియూ ఆన్ వీల్స్ అంబులెన్స్ సర్వీస్ సదుపాయం ఉంది మరియు స్ట్రోక్‌ను అందుబాటులో ఉండే మొదటి గోల్డెన్ అవర్స్‌లో సమర్ధవంతంగా నిర్వహించవచ్చని డా॥ సందీప్ చత్‌రత్, రీజినల్ సిఇఒ, అపోలో హాస్పిటల్స్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా అన్నారు.

## రాహుల్ వస్తున్నారు..

రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు టీపీసీసీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను టీఆర్ఎస్ నిరవేర్చలేకపోయిందని టీపీసీసీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికలకు మరో ఏడాదిన్నర మాత్రమే గడువున్ననేపథ్యంలో శ్రేణులను సమాయత్తం చేసే దిశగా అడుగులు వేస్తోన్న కాంగ్రెస్.. అందులో భాగంగానే భారీ సభలు నిర్వహించాలని భావిస్తోంది.

# పరిపాలనా దక్షతకు జననీరాజనం



కాకినాడ : పరిపాలనా దక్షతతో నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సాంఘిక సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. కొవ్వూరు పట్టణంలోని 1, 2, 3, 4 వార్డుల్లో ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒకటో వార్డు శ్రీరామా కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు ఆనందబాబు, జవహర్, పురపాలక అధ్యక్షురాలు జొన్నలగడ్డ రాధారాణి, సినీ నటుడు వేణుమాధవ్ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెదేపా చేపడుతున్న పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఎస్సీ, ఎస్పీ ఉపప్రణాళిక నిధులు రూ.42 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను మంత్రులు ప్రారంభించారు. ఇంటింటికీ తెదేపా పేరుతో ఉన్న కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. రెండో వార్డు బైపాస్ రోడ్డులో మొక్కలు నాటి రక్షణ వలయాలు ఏర్పాటుచేశారు. క్రిస్టియన్‌పేట వద్ద అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రులు వీధులను శుభ్రం చేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వచ్చి మూడేళ్లయిన నేపథ్యంలో సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు, భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పనకు 50 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తెదేపా ప్రభుత్వానికి 60 శాతం ప్రజలు మద్దతు పలుకుతున్నారని, త్వరలోనే ఈ సంఖ్య 80 శాతానికి చేరుతుందన్నారు.

మంత్రి జవహర్ మాట్లాడుతూ జిల్లాలో కొవ్వూరు పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఉప ప్రణాళిక నిధుల సద్వినియోగంతో శివారు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలో మూడేళ్లుగా రూ.299 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దుద్దుపూడి రాజారమేష్, ఏఎంసీ అధ్యక్షుడు వేగి చిన్నా, నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, అనుపిండి చక్రధరరావు, పాట్రు శ్రీనివాసరావు, మద్దుల సత్యనారాయణ, పెనుమాక జయరాజు, కొత్తపల్లి ఆశిష్‌లాల్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలి

## బీటీపీని సందర్శించిన జేపీ



అనంతపురం: అనంతపురం జిల్లాలో ప్రభుత్వం భూగర్భ నీటి పరిరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం చాలా ఉందని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ అన్నారు. ఆయన స్థానిక లోక్‌సత్తా పార్టీ నాయకులతో కలసి జేపీ సురాజ్య యాత్రలో భాగంగా భైరవానితిప్ప ప్రాజెక్ట్‌ను సందర్శించారు. స్థానిక నీటిపారుదలశాఖ అధికారులతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకొన్నారు. ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో పండించే పంటల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాతకాల పద్ధతికి స్వస్థి చెప్పి మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల్లోనూ మార్పులు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రైతులు వరి కంటే ఆరుతడి పంటలు పెట్టుకొంటే మరింత మందికి పంటలకు నీరు అందించవచ్చన్నారు. అప్పటి కాలంలో వరికి భారీగా డిమాండ్ ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తేతప్పా వరి పంట వల్ల పెద్ద ఆదాయాలు లేవన్నారు. ప్రభుత్వం పండ్ల తోటలు, వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లిస్తే వారిని ఆర్థికంగా ఎదగనించిన వాళ్లావుతారు. ప్రభుత్వం భూసార పరిరక్షణ చర్యలు తప్పకుండా పాటిస్తే ఆ ప్రాంతంలోని వనరులు బాగు పడుతాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా రాయలసీమకు భూసార పరిరక్షణ, భూగర్భ జలాల పెంపొందించే చర్యలు చేపట్టేందుకు ఎక్కువగా నిధులు ఇవ్వాలి అని జేపీ అన్నారు. వర్షం నీరు వంకల్లో వెళ్లిపోకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టేందుకు భారీగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రకృతిలోని వనరులను సద్వినియోగం చేసుకొని రైతన్నలు బాగుపడేలా ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో చేయూతనివ్వాల్సి ఉందన్నారు. లోక్‌సత్తా ప్రతినిధులు బాబ్జి, బండారు రామ్మోహన్‌రావు, లోకేష్, సిద్దేశ్, అబ్దుల్లా తదితరులు జేపీ వెంట ఉన్నారు.

# వెబ్ ఆర్ట్ ట్రస్ట్ 'నేత్ర సేవ'లు ప్రశంసనీయం



విశాఖపట్నం : మోహిసిన్ ఐ బ్యాంక్ (విబార్ట్ ట్రస్ట్) 17వ వార్షికోత్సవం వి.ఐ.పి. రోడ్డులో గల దసపల్లా హెరిటేజ్ టైకూన్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వ కళా పరిషత్ మాజీ రెక్టార్ ఆచార్య ఎ.ప్రసన్నకుమార్ హాజరై జ్యోతిని వెలిగించి సంస్థ 17వ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆచార్య ఎ. ప్రసన్నకుమార్ ప్రసంగిస్తూ మోహిసిన్ ఐ బ్యాంక్ వెబ్ ఆర్ట్ ట్రస్ట్‌ను ప్రారంభించి గత 16 సంవత్సరాలుగా మహా నగర విశాఖలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ నిరుపేదలందరికీ ఉచితరీతిన నేత్ర వైద్య సేవలందిస్తూ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. షీకేర్ ప్రాజెక్ట్‌ను స్థాపించి మహా నగర విశాఖ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ కొంతమందికి కంటి అద్దాలను అందిస్తూ విద్యార్థులకు నేత్రాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం గొప్ప విషయమన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన సంస్థ చైర్మన్ డాక్టర్ ఎ.వి.ఎన్.చెట్టి మాట్లాడుతూ డా॥ సి.వి.గోపాలరాజు సారథ్యంలో షీకేర్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 13,415 మంది వివిధ పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు నేత్రాలపై తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు తెలిపామన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జి.వి.ఎం.సి. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి.లక్ష్మినరస మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అని తెలిపారు. విద్యార్థి దశనుండే నేత్రాలపై అవగాహన పెంచుకొని కంటి చూపును కాపాడుకోవాలని తెలుపుతూ వెబ్ ఆర్ట్ ట్రస్ట్ మొహిసిన్ ఐ బ్యాంక్ చేపడుతున్న నేత్రదాన కార్యక్రమాలను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డా॥ ఎ.వి.ఎన్.చెట్టి, జాయింట్ సెక్రెటరి డా॥ సి.వి.గోపాలరాజు, వైస్ చైర్మన్ ఆరిశెట్టి శ్రీరామ్మూర్తి, సంస్థ ప్రతినిధులు హంజా కె.మెహది, ఎం. వల్లి రాంగోపాల్, సంస్థ సభ్యులు, నగరానికి చెందిన ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరైనారు.



# అంగన్‌వాడీలు, కార్యకర్తల ర్యాలీ



భీమిలి : అంగన్‌వాడీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తగరపువలస జాతీయ రహదారి నుండి జూట్ మిల్లు రోడ్ వరకూ అంగన్‌వాడి కార్యకర్తల ర్యాలీని అంగన్‌వాడి కార్యకర్త లు, సి ఐ టి నాయకు లు ఆర్ ఎస్ ఎన్ మూర్తి ఆర్ నర్సింగరావు తదితరులు హాజరయ్యారు.

# భీమిలి మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మొకర నారాయ ణరావు 83వ జయంతి



భీమిలి చిన్న బజారులో జూనియర్ కాలేజ్ వద్ద మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మొకర నారాయణ రావు విగ్రహానికి భీమిలి టిడిపి టౌన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, కార్యదర్శి గాడు సన్నాసి నాయుడు పూల మాల లు వేసి నివాళులు అర్పించారు. పార్టీ కార్యకర్తలు నాయకులు జి. పొలి రాజు కనకల అప్పల నాయుడు ఏ. కొదండ డి వెంక టేష్ డక్కన్ శీను కే ఎస్ ఆర్ కే రావు, ఎస్.ఎస్ ఎన్ రావు తదితరులు హాజరయ్యారు.

# ప్రత్యూషా కంపెనీకి మరో షాక్

- గ్రంథాలయ సంస్థ స్థలం ఒప్పందం రద్దు దరిమిలా
- కంపెనీ పెట్టిన డిమాండ్లను తిరస్కరించిన ప్రభుత్వ అధికారుల కమిటీ

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మహారాణి పేటలోని ఎకరం స్థలం 33 సం॥కు లీజుకి ఇస్తూ మంత్రి గంటాకు చెందిన ప్రత్యూషా కంపెనీతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ఆసాంతం మోసపూరితమైందని దాన్ని కూడా ప్రత్యూషా కంపెనీ అమలు చేయలేదనీ, నిర్ణీత సమయంలో భవన నిర్మాణం పూర్తి చేయలేదనీ, స్థలంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనాన్ని, అందులోని వృక్ష సంపదను పడగొట్టటం తప్ప ప్రత్యూషా కంపెనీ భవన నిర్మాణం దిశగా ఏ చర్యనూ చేపట్ట లేదనీ పౌర గ్రంథాలయాల సేవాసమితి నాయకత్వంలో రెండేళ్ళ పాటు పెద్ద ప్రజా ఉద్యమం జరిగిన ఫలితంగా గవర్నర్ పాలన సమయంలో ఆ దుష్ట ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. కానీ ప్రత్యూషా కంపెనీ తన కుయుక్తులు కొనసాగిస్తూ ఒప్పందం రద్దు ఏకపక్షంగా జరిగిందనీ, భవననిర్మాణం విషయంలో జరిగిన ఆలస్యానికి తన తప్పేదీ లేదనీ, ప్రభుత్వం ఒప్పందాన్ని పునరుద్ధరించాలనీ, భవన నిర్మాణం వెంటనే చేపడతామనీ ప్రభుత్వానికి లేఖ రాసింది. అంతే కాదు ప్రభుత్వం అలా చేయని పక్షంలో తమ కంపెనీకి రూ॥3.26 కోట్లు నష్టపరిహారం చెల్లించాలనీ, డిమాండ్ చేసింది.మంత్రి గంటా ఏమి చెప్పినా, ప్రత్యూషా కంపెనీ వారికి అత్యంత ప్రీతిపాత్రమైనదని అందరికీ తెలుసు.

ప్రత్యూషా కంపెనీ లేఖకు స్పందించిన ప్రభుత్వం విద్యాశాఖలోనే పనిచేస్తున్న అధికారులతో ఒక కమిటీ వేసి ప్రత్యూషా కంపెనీ లేవనెత్తిన వివాదాన్ని పరిష్కరించటానికి సూచనలు చేయవలసిందిగా జి.వో.ఆర్‌టి నెం.267 విడుదల చేసింది. పౌరగ్రంథాలయ సంచాలకులు కన్వీనరుగా ఏర్పడిన ఐదుగురు అధికారుల కమిటీ 9 నెలల వ్యవధి తరువాత తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రత్యూషా కంపెనీ ఒప్పందంలోని ఒక అంశాన్ని కూడా అమలుచేయకుండా కాలయాపన చేసిందనీ ప్రత్యూషా కోరిన నష్టపరిహారం చెల్లించే అవసరం ఎంతమాత్రం లేదనీ, ఒప్పందం ప్రకారం, ప్రత్యూషా కంపెనీయే జిల్లా గ్రంథాలయ సంస్థకు రూ॥ 85,86,774 నష్టపరిహారం చెల్లించాలనీ అంతేకాక ఒప్పందం సమయంలో ప్రత్యూషా ఇచ్చిన రూ॥ 1.25 కోట్లు బ్యాంకు గ్యారంటీని వెంటనే జిల్లా గ్రంథాలయ సంస్థ స్వంతం చేసుకోవాలనీ, స్థలాన్ని చట్ట విరుద్ధంగా ఆక్రమించిన సి.ఆర్.ఫిఎఫ్ వద్దనుండి వెంటనే స్వాధీనం చేసికొనేందుకు చర్యలు తీసికోవాలనీ కమిటీ సూచించింది.

ఎటువంటి ఒత్తిడికీ లొంగకుండా తమ నివేదికను రూపొందించిన కమిటీ సభ్యులను పౌర గ్రంథాయల సేవాసమితి అభినందిస్తోంది. మంత్రి గంటా వారి అధీనంలో ఉన్న విద్యాశాఖ, గ్రంథాలయ శాఖ వెంటనే స్పందించి జిల్లా గ్రంథాలయ సంస్థ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనీ, జివిఎమ్‌సి నుండి రావలసిన సమారు 60 కోట్ల రూపాయిలు లైబ్రరీ సెస్సు బకాయిలను వెంటనే రాబట్టి మంత్రి గారే శాసనమండలిలో హామీ ఇచ్చినట్లు ఆ స్థలంలో ఒక " అల్ట్రామోడర్న్" గ్రంథాలయ భవనం నిర్మించాలని కోరుతున్నాం. ప్రతిష్టాత్మకమైన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సినిమాహాళ్ల రోడ్డులో చెప్పుల షాపు మేడ పైన ఉన్న గోడౌన్ లాంటి ప్రాంగణంలోనుంచి వెంటనే తగు సౌకర్యాలు గల భవనంలోకి మార్చాలని కోరుతున్నాం. ఇప్పటికైనా జిల్లా గ్రంథాలయ సంస్థకు పట్టిన ఏడేండ్ల శని వదిలించాలని ముఖ్యమంత్రి , మంత్రి గంటాను, అధికారులను ప్రార్థిస్తున్నాము. ఇక ఎంతమాత్రం ఈ స్థితిని సహించేది లేదనీ, ప్రభుత్వం వెంటనే గ్రంథాలయ భవనం నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ప్రజా ఉద్యమం ఎదుర్కో వలసి వస్తుందని హెచ్చరిక చేస్తున్నాము.

# గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే చర్యలు

నాతవరం : గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అశోక్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి సమస్య వచ్చినా తెలియ జేయాలన్నారు. సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలే కానీ కొట్లాటలు, గొడవలు చేయడం తగదన్నారు. గుమ్మిడుగొండ ఘటనలు మండలంలో ఎక్కడ పునరావృతం అయినా చర్యలు తప్పవన్నారు. భూసమస్యలు, ఆస్తి తగాదాలు ఏమైనా ఉంటే తెలియజేస్తే పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

# చంద్రన్న బాండ్ల పంపిణీ

నర్సీపట్నం : ధర్మసాగరం గ్రామంలో చంద్రన్న బాండ్ల పంపిణీ జరిగింది. వెలుగు ఏపిఎం సత్తిబాబు ఆధ్వర్యంలో మెట్టమొదటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఈ బీమా పథకం పేద ప్రజలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. 2లక్షల వరకు ప్రీమియం చెల్లించడానికి చంద్రబాబునాయుడు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. నర్సీపట్నం మండలం తొమ్మిది పంచాయతీలకు సంబంధించి 17,582 చంద్రన్న బీమా బాండ్లు వచ్చాయని, ధర్మసాగరం పంచాయతీకి 2033 బ్యాండ్లు వచ్చాయని, బాండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# కాపు నిరుద్యోగ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విజయవాడ : కాపు నిరుద్యోగ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యమని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ అన్నారు. రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పటమట ఎలక్ట్రిసిటీ కాలనీలోని బీసీ వసతిగృహంలో ఎంఎస్ఎంఈ పథకం కింద ఎంపికైన ఔత్సాహికులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానుజయ మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ ద్వారా సుమారు 5వేల మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనేది ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్-1 వంటి పోటీ పరీక్షలకూ ఉచిత శిక్షణను అందిస్తున్నామన్నారు. విదేశీ విద్యలో భాగంగా ఈ ఏడాది వెయ్యి మందిని విదేశాలకు పంపించాలన్నది లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. అన్ని జిల్లాల కార్యాలయాల్లో రూ.2కోట్ల నిధులతో కాపు భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. బీసీ విద్యార్థులతో భాగంగా కాపు, తెలగ, ఒంటరి వర్గాలకు ఉపకారవేతనాలు అందిస్తున్నామన్నారు. బీసీ కార్పొరేషన్ ఈడీ పెంటోజీరావు, డీపీఆర్ఓ మేడపాటి భాస్కరనారాయణ, తూర్పుగోదావరి జిల్లా ఎల్‌డీఎం బీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# అన్నసమారాధాన

రావికమతం : కొత్తకోటలో శ్రీ వెంకటేశ్వరస్వామి భజన బృందం వారి ఆధ్వర్యంలో శనివారం భారీ అన్నసమారాధాన కార్యక్రమం జరిగింది. మహిళలు భజన బృందంగా ఏర్పడి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కార్తీకమాసం నెల రోజులు గ్రామాలలో పర్యటిస్తూ స్వామివారి భక్తి పాటలు ఆలపిస్తుంటారు. శనివారం జరిగిన అన్నసమారాధాన కార్యక్రమం ప్రారంభ పూజలో ఎంపిపి దంగేటి రామకృష్ణ, ఎంపిటిసి బంటు శ్రీనివాసరావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమం సుమారు 2వేల మంది పాల్గొనడం విశేషం.

# గీత కార్మికులకు రూ.500కోట్లు కేటాయించాలని ఆందోళన

నర్సీపట్నం : కల్లుగీత కార్మికులకు రుణాలు ఇవ్వడానికి కనీసం రూ.500 కోట్లు కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గుర్తింపు కార్డుల ఆధారంగా వాస్తవ గీత కార్మికులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.సత్తిబాబు, కల్లుగీత కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా దేముడు, డివిజన్ కార్యదర్శి శ్రీనివాసప్రసాద్, కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మాదక జాడ్యం

అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదకద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ముసుగులో యువత జీవితాలను, ప్రాణాలను బలిగొంటున్న మాదకద్రవ్యాల (ఓపియాడ్స్) మహమ్మారిని రూపుమాపడానికి అమెరికా ఎట్టకేలకు ఒక ముందడుగు వేసింది. అమెరి కా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ఈ ఓపియాడ్ మహమ్మారిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు తమ శక్తియుక్తులను ఉపయోగించి ఈ మహమ్మారిని రూపుమాపాలని ఆయన ఆదేశించారు. ఓపియాడ్ సంక్షోభాన్ని వివరిస్తూ- ఇవి మోతాదు మించడం వల్ల గత ఏడాది 64 వేల మంది మరణించారని, సగటున రోజుకు 175 మంది, గంటకు ఏడుగురు ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. మన సమాజాలను ఈ మహమ్మారి నుంచి విముక్తం చేయాలని, మన తరంతోనే ఇది అంతమైపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓపియాడ్స్ వాడకాన్ని అరికట్టడంపై ట్రంప్‌కు ఉన్న చిత్తశుద్ధి ఎంత అనే విమర్శలు కూడా వెంటనే వచ్చాయి. ఈ మహమ్మారిని అరికడుతామని ప్రకటించారే తప్ప, ఇందుకు నిధులు కేటాయించలేదని విమర్శకులు అంటున్నారు. సరిహద్దు ఆవల నుంచి ఈ మాదక ద్రవ్యాలు అమెరికా వీధుల్లోకి ప్రవహిస్తున్నందు వల్ల మెక్సికో సరిహద్దు దగ్గర గోడ కడుతాన ని కూడా ట్రంప్ ఇదే సందర్భంగా అన్నారు. చైనా నుంచి దిగుమతి అవుతున్న ఒక రకమైన మాదక ద్రవ్య ఔషధాన్ని కూడా నిషేధించవచ్చు. ట్రంప్ అంతరంగంలో ఏమి ఉన్నప్పటికీ ఈ మహమ్మారిని అరికట్టాలని ప్రభుత్వ సంస్థలను ఆదేశించడం హర్షణీయమే. అమెరికా సమాజాన్ని పీడిస్తున్న ఈ సమస్యను గుర్తించి ఆదేశాలు జారీ చేయడం నిష్ప్రయోజనం మాత్రం కాదు. అమెరికా సమాజం ఉద్యమ స్థాయిలో మాదక ద్రవ్యాలపై పోరాటం సాగించడానికి ఇది ఆరంభం కావాలె. ఓపియాడ్ సంక్షోభం అమెరికా సమాజాన్ని ముంచెత్తిన తీరు వర్ధమాన దేశాల ప్రజలు కూడా గమనించదగినది. కొన్ని రకాల మాదక ద్రవ్యాలను వైద్యులు ఔషధాలుగా రోగులకు సూచిస్తున్నారు. వీటిని నొప్పి నివారణ ఔషధాలుగా వాడటం మొదలైంది. రోగులు ఔషధంగా సేవించి, ఆ తరువాత దానికి బానిసల వుతున్నారు. క్రమం గా వైద్యుల సూచన లేకుండానే వీటిని వాడుతున్నా రు. రోగులు కాకపోయినప్పటికీ, అక్రమంగా అనేక మంది వీటిని వాడుతూ వ్యసనపరులవుతున్నారు. ఓపియాడ్ వాడకం పెరుగడం వెనుక పకడ్బందీగా సాగిన వ్యాపార పన్నాగం ఉన్నది. 1996-2001 మధ్యకాలంలో ఒక ప్రముఖ ఔషధ కంపెనీ వైద్యులకు నలభైకి పైగా సదస్సులను ఏర్పాటు చేసింది. సుందర ప్రదేశాలలో ఏర్పాటుచేసిన ఈ సదస్సుల లో కొత్త ఔషధం అంటూ ఆక్సికాంటిన్ అనే మాద కద్రవ్యాన్ని ప్రవేశ పెడుతున్నట్టు చెప్పింది. వారికి అనేక విధాల కానుకలతో ప్రలోభ పెట్టింది. ఆ తరువాత వైద్యులు ఈ కొత్త ఔషధాన్ని రోగులకు సూచించడం ప్రతి ఏటా భారీగా పెరిగింది. ఈ ఔష ధ సంస్థ వ్యాపారం విజయవంతం అయ్యే కొద్దీ అమెరికా సమాజం విషాదంలో కూరుకుపోయిం ది. ఔషధాల రూపంలో వచ్చిన పడిన ఈ మాదక ద్రవ్యాలు చట్టవిరుద్ధమైనవి కాకపోవడంతో అరికట్టడం కష్టమైపోయింది. మొదట క్యాన్సర్ రోగుల కు బాధా నివారిణిగా మొదలు పెట్టి ఇప్పుడు దగ్గు మొదలుకొని అనేక రోగాలకు వీటిని వైద్య లు సూచిస్తున్నారు. ఈ ఔషధాలు తుపాకుల కన్నా ఎక్కువ ప్రమాదంగా తయారయ్యాయి అనే వాదన కూడా ఉన్నది. అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదక ద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇక పంజాబ్ సమస్య ప్రత్యేకంగా చెప్పుకోవలసిందే.

## 'ట్రిపుల్' పై సెహ్వాగ్ ఇలా..



న్యూఢిల్లీ: ఎప్పుడూ ఆలోచింపజేసే ట్వీట్లు చేస్తూ మనం ట్విట్టర్ కింగ్ గా ముద్దుగా పిలుచుకునే మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ మరొకసారి చేసిన ట్వీట్ ఆలోచనలో పడేసింది. క్రికెట్ కు గుడ్ బై చెప్పిన తరువాత వీరేంద్ర సెహ్వాగ్ ఒకవైపు వ్యాఖ్యాతగా, మరొకవైపు రెగ్యులర్ ట్వీట్లతో అభిమానులకు టచ్ లో ఉంటున్నాడు. దీనిలో భాగంగానే ఓ ఫోటోకు సందేశాత్మక ట్వీట్ చేస్తూ దాన్ని పోస్ట్ చేశాడు. బైక్ పై ముగ్గురు ప్రయాణించొద్దనేది అందరూ చెప్పే మాటే. కానీ వీరూ మాత్రం తన హాస్య చతురతను జోడించాడు. ట్రిపుల్ సెంచరీ ఓకే, ట్రిపులింగ్ మాత్రం వద్దంటూ సెహ్వాగ్ ఫొటోతో కూడిన ట్వీట్ చేశాడు. బైక్‌పై భార్యాభర్త, వెనుక కూర్చొని వేలాడుతూ ఏ క్షణమైనా పడిపోయేలా ఉన్న ఓ టీనేజీ అమ్మాయి. చూసిన వెంటనే ఆలోచింపజేసేలా ఉందా ఫొటో. దానికి అమ్మాయిల్ని చదివించండి, హెల్మెట్లను ధరించండి, ధరించేలా ప్రోత్సహించండి అంటూ మరో క్యాప్షన్‌ను కూడా ఈ డ్యాషింగ్ బ్యాట్స్‌మెన్ చేర్చాడు.

## ఐపీఎల్ వేలానికి హర్దిక్ పాండ్యా?




స్పోర్ట్స్ : టీమిండియా హర్దిక్ పాండ్యా తీసుకున్న ఓ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ముంబై ఇండియన్స్‌కు షాకిస్తూ వేలంలో పాల్గొనాలని అతను నిర్ణయించుకున్నాడు. అధికారిక ప్రకటన లేకపోయినా.. జాతీయ మీడియాలో వెలువడుతున్న కథనాలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఐపీఎల్ వేలంలో పాల్గొనే విషయాన్ని పాండ్యా ఇప్పటికే బీసీసీఐకి తెలియజేసినట్టు సమాచారం.

2015 నుంచి పాండ్యా ముంబై ఇండియన్స్ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. 2015, 2017లో ముంబై ఇండియన్స్ ఐపీఎల్ ట్రోఫీ గెలవటంతో ఈ యువ ఆల్‌రౌండర్ కీలక పాత్ర పోషించాడు కూడా. తొలి సీజన్‌లో అతన్ని 10 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన ముంబై ఇండియన్స్.. ప్రస్తుతం 30 లక్షల దాకా చెల్లిస్తోంది.

అయితే అదే ముంబై ఇండియన్స్ పాండ్యా సోదరుడు కృనాల్‌ను మాత్రం 2 కోట్లు చెల్లించటం విశేషం. ఈ నేపథ్యంలో తాను వేలానికి వెళ్లటమే మంచిదన్న భావనలో హర్దిక్ ఉన్నాడన్నది ఆ కథనాల సారాంశం. ప్రస్తుతం ఆల్‌రౌండర్‌గా వీరలెవల్లో విజృంభిస్తున్న పాండ్యా వేలానికి వస్తే 10 కోట్లు అయినా చెల్లించేందుకు ఫ్రాంఛైజీలు సిద్ధంగా ఉన్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ 4న ఐపీఎల్-11 వేలం జరగనుంది.

## నాపై సినిమా తీస్తే కోర్టుకెళతా : లక్ష్మీపార్వతి



విజయవాడ : అనుమతి తీసుకోకుండా తన జీవితంపై సినిమాలు తీస్తే కోర్టును ఆశ్రయిస్తానని ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు లక్ష్మీపార్వతి హెచ్చరించారు. ప్రచారం కోసం పాకులాడుతోన్న కొందరు తనను అవమానించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఎట్టిపరిస్థితుల్లోనూ వారిని అడ్డుకుంటానని చెప్పారు. ఆదివారం విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు.

నన్ను ఇబ్బంది పెట్టినా భరిస్తాను. నాకు పోరాటాలు కొత్తకాదు. కానీ నా భర్త పరువుప్రతిష్టలకు భంగం వాటిల్లితేమాత్రం ఊరుకునే సమస్యేలేదు. అనుమతి తీసుకోకుండా నాపై సినిమా తీస్తే కోర్టును ఆశ్రయిస్తాను. అయితే ఎన్టీఆర్‌కు జరిగిన అన్యాయంపై ఎవరు సినిమాలు తీసినా స్వాగతిస్తాను అని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు.

తెలుగుతేజం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జీవితగాథ ఆధారంగా పలువురు దర్శక నిర్మాతలు సినిమాలు తీయబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. వాటిలో బాలకృష్ణ హీరోగా తేజ దర్శకత్వంలో రూపుదిద్దుకోనున్న సినిమా ఒకటికాగా, రాంగోపాల్‌వర్మ ప్రకటించిన లక్ష్మీస్ ఎన్టీఆర్ మరొకటి. ఈ మధ్యే దర్శకుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి తాను లక్ష్మీస్ వీరగంథం సినిమా తీయబోతున్నట్లు ప్రకటించారు. ఆయా సినిమాల్లో ఎన్టీఆర్‌నుగానీ, తనను గానీ అవమానించాలనే ఉద్దేశంతో తీస్తే ఊరుకోబోనని లక్ష్మీపార్వతి హెచ్చరించారు.

## యాదగిరీశుడిని దర్శించుకున్న 12 మంది ఐఏఎస్‌లు



యాదాద్రి : యాదగిరిగుట్ట పై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని 12 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆదివారం కావడంతో యాదాద్రికి భక్తుల తాకిడి పెరిగింది. ప్రస్తుతం స్వామివారి ధర్మ దర్శనానికి 5 గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంటన్నర సమయం పడుతోంది. భక్తుల రద్దీ దృష్ట్యా వాహనాలను గుట్టపైకి అనుమతించడం లేదు.

## కవి సమయం

### సర్వశ్య శరణాగతి

మనసా, వాచా కర్మణా, ఆత్మ శరణాగతి భావంతో
త్రికరణ శుద్ధిగా పరమాత్మ శరణ్యమే
ఆనందమయ జీవితానికి సోపానం
పిపీలికాది పర్యంతం సకల
చరా చర సృష్టికి అభయ హస్త మందించి
కష్టాల కడలి నుండి తప్పించి
శోకతృప్త హృదయాలకు స్వాంతన నందించే
పరమాత్మ కరుణా రస విధానం అపూర్వం
పరమాత్మ నీడలో సాగుతూ
పరమాత్మ పై సమస్త భారము వుంచి
మర్కట కిశోర, భ్రమర కీటక
మార్జాల కిశోర న్యాయాలే భక్తి మార్గంలో
అనుసరించవలసిన విధానాలుగా నిర్వచనం
మనల్ని పరికరములుగా భావించి
సమస్త కర్మ ఫలములను పరమాత్మకు
అర్పించడమే సిసలైన సాధన

...కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం : 90636 22665

## పంచాంగం

మాసం : కార్తీక శు. దశమి మ.02.05;
శతభిషం రా. తె. 4.17 వ. ఉ. 10.40 ల. 12.20

**సోమవారం**
**30 -10-2017**

**మేషం** : చిట్స్, ఫైనాన్సు వ్యాపారులకు ఖాతాదారులతో సమస్యలు తప్పవు. ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు. **వృషభం** : ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటిరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు. **మిధునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి. **కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. **సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు. **కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి. **తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధన వ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి. **వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. **ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం శ్రేయస్కరం. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. **మకరం:** ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది. **కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెలుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఇంజనీరింగ్, మెడికల్, కంప్యూటర్, శాస్త్ర రంగాల వారికి పురోభివృద్ధి. ముఖ్యమైన పర్యటనలలో అవాంతారాలు ఎదురైనా జయం పొందుతారు. సమయాన్ని వృధా చేసే కొలది నష్టాలను ఎదుర్కొంటారు. **మీనం:** వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు క్రమేణా అధికమిస్తారు. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభావం అధికంగా ఉంటుంది. వాహనం నిదానంగా నడపటం క్షేమదాయకం.

## విగ్రహారాధన చేయడం వల్ల పొందే అనుగ్రహం



పూజించటానికి చిత్రాలు అవసరమా? కొన్ని మతపరమైన గ్రంథాలు చిత్రాలను పూజించటానికి ఎందుకు వ్యతిరేకించారు? శ్రీమాతా అమృతానందమయి దేవి (అమ్మ) మేము ఎప్పుడు చిత్రాలకు పూజలు చేయలేదు. చిత్రం ద్వారా మేము దేవుణ్ణి పూజిస్తే, ఎలా వ్యాప్తి చెందుతుంది. చిత్రం దేవున్ని సూచిస్తుంది. అది మా మనస్సులలో నిలవటానికి ఒక మార్గం. మేము మా పిల్లలకు చిలుక చిత్రం చూపించి ఇది చిలుక అని చెప్పుతాము. అది పిల్లలు చాలా చిన్నగా ఉన్నప్పుడు అవసరం. వారు పెద్దవారు అయిన తర్వాత, వారికీ పక్షుల గురించి చిత్రాలు అవసరం లేదు. అదేవిధంగా, ప్రారంభంలో, కొన్ని టూల్స్ మనస్సు లోపల మార్చడానికి సహాయంగా అవసరం అవుతాయి. ఒకసారి ఆధ్యాత్మికం ఆచరణ గడిచే కొద్దీ, మనస్సు ఇటువంటి వాటి మీద ఆధారపడకుండా ఒక దిశలో మారటం తెలుసుకుంటాడు. ఒక చిత్రం పైన దృష్టి పెట్టి దిశ మారటం అనేది మనస్సు శిక్షణకు ఒక మంచి మార్గం. అంతేకాక, మేము దేవుడు చిత్రంలో ప్రస్తుతం లేరని చెప్పలేము. దేవుడు జీవము గల మరియు జీవం లేని అన్నింటిలోను వ్యాపించి ఉన్నారు. కాబట్టి దేవుడు చిత్రంలో కూడా ఉన్నారు. చిత్రం ఆరాధనలో అన్ని భౌతిక మరియు జడమైన మానవులలో దేవుని చూడటం ప్రజలకు ఒక మార్గం. ప్రపంచంలో ప్రేమ మరియు సేవ యొక్క వైఖరి పండించటం జరుగుతుంది. మేము ఎవరైనా జాతీయ జెండా లేదా రాజకీయ పార్టీ జెండా మీద ఉమ్మి వేయటానికి అనుమతించము. అది కేవలం ఒక వస్త్రం అయితే కొన్ని రూపాయలు విలువ ఉంటుంది.కానీ ఆ జెండా వస్త్రం ముక్క కాదు, ఆ వస్త్రంకు జెండా హోదా ఇచ్చింది. అందువల్ల అది ఒక గొప్ప ఆదర్శాన్ని సూచిస్తుంది. ఆదర్శం కోసం మా ప్రేమ మరియు గౌరవంతో జెండాకు గౌరవం ఇస్తాం. అదేవిధంగా, ఇక్కడ మనం ఆరాధనలో చూసే చిత్రంలో దేవుడై యున్నాడు. చిత్రంలో మనకు ప్రజ్ఞ యొక్క ప్రతిబింబం పనిచేస్తుంది. మేము చిత్రం ముందు కళ్ళు మూసుకొని ప్రార్థన చేస్తాం. చిత్రంలో దేవుడు ఉండుట వలన మా మనస్సు లోపల తిరుగులేని ప్రజ్ఞ మాకు సహాయ పడుతుంది. చిత్రంలో ఆరాధన చేయటానికి వ్యతిరేకించే మతాలు కూడా ఉన్నాయి. నిజానికి, చిత్రానికి ఆరాధన చేయటం ఒక మార్గం లేదా మరొక మార్గంగా ఉన్నాయి. ఒక క్రిస్టియన్ శిలువ పైయేసు రూపంలో పూజిస్తాడు, ఒక ముస్లిం మతం ప్రార్థన కాబా వైపు చేస్తాడు,అవి కూడా చిత్రంలో ఆరాధన చేసే రూపాలు. చిత్రం ఆరాధనలో భక్తునికి ప్రతికూల స్పందనలు ఉన్నాయి. చిత్రం కేవలం జోడించబడుతుంది. దాని వెనుక సూత్రం మాత్రం అర్థం కాదు. ప్రజలు ఆధ్యాత్మికం ఉపన్యాసాలు వింటూ మరియు గ్రంధములను అధ్యయనం చేస్తూ సూత్రం సంగ్రహించడంలో ఎటువంటి సమస్య ఉండదు. మేము మా దేవాలయాలలో ఆధ్యాత్మిక విద్య కోసం ఒక అవకాశం కల్పించే విధంగా ప్రయత్నించాలి.

## సంకీర్తన



# నవంబరు రెండు నుంచి నీటి విడుదల



నెల్లూరు : వచ్చే నెల రెండో తేదీ నుంచి కాలువలకు సాగు నీరు విడుదల చేయాలని జలమండలి అధికారులు ప్రణాళికను ఖరారు చేశారు. ఈ ఏడాది మాత్రం వాతావరణ పరిస్థితులు అనుకూలించటంతో ముందుగానే నీటిని విడుదల చేయటానికి కసరత్తు చేశారు. జిల్లాలో ప్రాజెక్టు నుంచి ఏ కాలువకు ఎంత నీటిని విడుదల చేయాలనే విషయమై ప్రణాళికను కూడా ఖరారు చేశారు. దీనికోసం జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని గోల్డెన్‌జూబ్లీ హాలులో సాగునీటి సలహా మండలి(ఐఏబీ) సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో సాగునీటి ప్రణాళికను అధికారులు, ప్రజాప్రతినిధులు, సాగునీటి సంఘాల ఛైర్మన్‌లు కలిసి ఆమోదం తెలిపారు. ఎప్పటిలా డెల్టా, మెట్ట ప్రాంతాల నేతలు ఎవరికి వారే నీటి కోసం పట్టు పట్టినా.. జిల్లాలో పూర్తి విస్తీర్ణానికి సాగు నీరు అందుబాటులో ఉండటంతో పెద్దగా వివాదాలు లేవు. అది కూడా ఒకేసారి జిల్లా వ్యాప్తంగా సాగునీటిని ఇవ్వటానికి ప్రతిపాదన చేయటంతో ఎవరూ పెద్దగా విమర్శలకు దిగలేదు.

సాగునీటి ప్రణాళిక ఖరారు

సమావేశానికి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు పి.నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్ అమర్నాథరెడ్డి కూడా హాజరై.. నీటి విడుదలకు సంబంధించిన తేదీని ప్రకటించారు.

జిల్లాలోని అన్ని కాలువలకు కలిపి 4.92 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి 51.250 టీఎంసీల నీరు అవసరం ఉంటుందని తేల్చారు.

ప్రస్తుతం సోమశిల జలాశయంలో 50 టీఎంసీల నీరు, కండలేరులో 10 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. నవంబరు, డిసెంబరు నెలల్లో కురిసే వర్షాలకు సుమారు 12 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని అంచనా వేశారు.

ఇందులో ప్రాజెక్టులో డెడ్ స్టోరేజి, తాగునీటి అవసరాలు, సరఫరా నష్టాలను మినహాయించి మిగిలిన మొత్తాన్ని సాగుకు వినియోగించే విధంగా ప్రణాళికలను రూపొందించారు.

దీని ప్రకారం జిల్లాలో 5.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు ఉంది. కాలువల నిర్వహణ విషయంలో అనుసరిస్తున్న తీరుపై సాగునీటి సంఘాల ఛైర్మన్లు, వె%కాపా ఎమ్మెల్యేల మధ్య కొద్ది సేపు వాదన జరిగింది.

మెట్ట ప్రాంత రైతుల ప్రయోజనం కోసం మొదటి అవకాశం ఇవ్వాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడురు ఎమ్మెల్యే సునీల్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య కోరారు.

కృష్ణా నుంచి వచ్చిన పూర్తి నీటిని కండలేరుకు తరలించామని.. ఇంకా అదనంగా వచ్చే నీటిని కూడా పంపుతామని మంత్రులు నారాయణ, సోమిరెడ్డి సర్ది చెప్పారు.

డెల్టా ప్రాంతంలో ఉన్న రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా చేయటానికి వీల్లేదని.. సోమశిలలో 50 టీఎంసీల నీరు ఉన్న తర్వాతే కండలేరుకు తరలించాలని కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి కోరారు.

ప్రతిపక్ష పార్టీ నాయకులు నోరు ఎత్తటానికి ఆస్కారం లేని విధంగా తెదేపా నేతలే ఎవరికి వారు తమ ప్రాంతాల రైతుల ప్రయోజనాల కోసం పోటీపడి వాదులాడుకున్నారు.

నీటి విడుదల పరిస్థితి ఇదీ

పెన్నా డెల్టా పరిధిలో మొత్తం ఆయకట్టు 2.47 లక్షల ఎకరాలు ఉంది. మొత్తం విస్తీర్ణానికి సాగు నీరు ఇవ్వటానికి 25.729 టీఎంసీలు అవసరం ఉంటుందని ప్రతిపాదించారు.

కనుపూరు కాలువ ద్వారా 60 వేల ఎకరాలు ఉంటే.. దీనికి 6.250 టీఎంసీలు అవసరం ఉంటుందని తేల్చారు.

కావలి కాలువ కింద 1.24 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉంటే లక్ష ఎకరాలకు నీరు ఇవ్వాలని నిర్ణయించారు. దీనికి 10.417 టీఎంసీల నీరు అవసరం ఉంటుందని లెక్కగట్టారు.

జి.కె.ఎన్ కాలువ(ఉత్తర కాలువ) కింద 58 వేల ఎకరాల ఆయకట్టు ఉంటే.. 50 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి 5.208 టీఎంసీల నీటిని కేటాయించారు.

దక్షిణ కాలువ కింద 41 వేల ఎకరాల ఆయకట్టు ఉంటే.. 35 వేల ఎకరాలకు నీరు ఇవ్వనున్నారు. దీనికి 3.646 టీఎంసీల నీరు ఇవ్వనున్నారు.

మధ్యలో స్వల్ప వివాదాలు

సమావేశం జరుగుతున్న సమయంలో ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. కాలువలకు నీరు వదలటానికి ముందు మరమ్మతులు చేయటం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఇలా చేయటం వల్ల పనులు చేయకుండానే బిల్లులు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనిపై కొద్ది సేపు వాదనలు జరిగాయి. తర్వాత ఇదే అంశాన్ని కావలి ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రస్తావించారు. ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లు, సాగునీటి సంఘాల కమిటీల ఛైర్మన్లు ఒక్కసారిగా ఆయనపై ఎదురుదాడికి దిగారు. కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. గతంలో చేసిన పనులకు బిల్లులు ఇంతవరకు చెల్లించలేదని సంఘాల ఛైర్మన్లు చెబుతూ.. కావలి ఎమ్మెల్యే బిల్లులు చెల్లిస్తారా? అంటూ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి వాదనకు దిగారు. వివాదాన్ని సర్దుబాటు చేయటానికి మంత్రులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

కండలేరుపై మరోసారి సమావేశం

కండలేరు పరిధిలోని నాయకులు, నీటి సంఘాల ఛైర్మన్లతో మరోసారి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. కండలేరు పరిధిలో జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాలు, చిత్తూరు జిల్లాలో సుమారు 50 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నారు. దీనికి సంబంధించి మరోసారి సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని మంత్రి సోమిరెడ్డి సూచించారు.

### ప్రజలకు చేరువయ్యాం..
## ఇంటింటికీ తెదేపా విజయవంతం

విజయనగరం : తెలుగుదేశంపార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.అశోక్ బంగ్లాలో జరిగిన సమావేశంలో మంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజయ్‌కృష్ణ రంగారావు పాల్గొన్నారు. ఇంటింటికీ తెలుగుదేశంపార్టీ కార్యక్రమం ముగింపుపై నేతలతో చర్చించారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం అమలుపై నేతలతో సమీక్షించారు.

కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను కైజాలా యాప్ ద్వారా క్రోడీకరించి రాష్ట్రపార్టీకి పంపించాలని ఆదేశించారు. ప్రజలకు చేరువయ్యేలా చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందని అందరూ అభిప్రాయపడ్డారు. పెండింగ్‌లో ఉన్న బూత్ కమిటీలను పూర్తిచేయాలన్నారు.

**ప్రజలకు తెలిసేలా చేయాలి:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మంజూరైనా ప్రజలకు తెలియడం లేదని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ తెలిపారు.ఈ విషయం ముఖ్యమంత్రి టెలీ సమావేశంలో తనకు తెలియజేశారని సమావేశంలో మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. ఇల్లు మంజూరైనా లబ్ధిదారులకు అధికారులు చెప్పకపోవడంతో గ్రౌండింగ్ అవ్వడం లేదన్నారు.

రుణమాఫీ వచ్చినట్లు కొందరు రైతులకు తెలియని పరిస్థితి ఉందన్నారు. దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని సీఎం సూచించడం జరిగిందన్నారు. జన్మభూమి కమిటీలు, పార్టీశ్రేణులు ఈ విషయమై దృష్టిసారించేలా చర్యలు చేపట్టాల్సి ఉందని సూచించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీ అధ్యక్షురాలు శోభాస్వాతిరాణి, ఎమ్మెల్సీలు ద్వారపురెడ్డి జగదీష్, గుమ్మడి సంధ్యారాణి, శోభా హైమావతి, ఎమ్మెల్యేలు పతివాడ నారాయణస్వామినాయుడు, మీసాలగీత, బొబ్బిలి చిరంజీవులు, జిల్లా ప్రధానకార్యదర్శి ఐ.వి.పి.రాజు, జడ్పీ ఉపాధ్యక్షులు బలగం కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు కరణం శివరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు తెంటు లక్ష్మునాయుడు, త్రిమూర్తుల రాజు, ఆర్.పి.భంజ్‌దేవ్, గొట్టాపు వెంకటనాయుడు పాల్గొన్నారు.

## ఆదిలక్ష్మి సన్నిధిలో కార్తీక లక్ష దీపార్చన





భీమవరం : గునుపూడి గ్రామదేవత ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయంలో కార్తీకమాసం నేపథ్యంలో లక్ష కార్తీక దీపార్చన పూజలు నందమూరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి గజమాల, ఆలయప్రాంగణం పుష్పాలతో అలంకరణ, ఆలయం ఎదుట ఆలయంలో వూయ్యాల సేవ, జ్యోతిర్లింగార్చన నందమూరి రాజేష్, రాము దంపతులు పూజలు చేయగా ఆలయం చుట్టూ దీపాలను వెలిగించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ సేవా సంఘం అధ్యక్షుడు కర్రి సోమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నందమూరి మోహనరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ బాదరాల పుల్లేశ్వరరావు, సభ్యులు, కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు, నందమూరివారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నగా ఈవో తోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## పరీక్షకు గంట ముందే అభ్యర్థులు చేరుకోవాలి



వరంగల్ : అటవీశాఖ బీట్ అధికారుల పరీక్షకు అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లు తెలిపారు.

జిల్లా కలెక్టరేట్‌లో ఆయన సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ పరీక్ష 29న మధ్యాహ్నం రెండు పర్యాయాలు ఉంటుందన్నారు. జనరల్ నాలెడ్జ్ పేపర్-1 ఉదయం 10.30 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందన్నారు. జనరల్ మ్యాథమెటిక్స్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9.30 గంటల నుంచి 10.25 గంటలలోపు అనుమతించడం జరుగుతుందన్నారు. కేంద్రంలోకి అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని సూచించారు. బాల్‌పాయింట్ పెన్నుతో పరీక్ష రాయాల్సి ఉంటుందని తెలిపారు. అటవీశాఖ బీట్ అధికారుల రాత పరీక్ష నేపథ్యంలో ఈ నెల 29న జిల్లా కేంద్రంలో 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని, పట్టణంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలని ఆయన కోరారు. రాత పరీక్షను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు జిల్లాలోని అన్ని మండల, పట్టణ కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి అవసరమైన బస్సులను ప్రత్యేకంగా నడపాలని కోరారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక ఏఎన్‌ఎంతో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రాత పరీక్ష సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి పరీక్ష కేంద్రానికి అవసరమైన ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, లైసన్ అధికారులను నియమించామన్నారు.

ఆయా కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన పరీక్ష నిర్వహణ సామగ్రిని సంబంధిత అధికారులకు కలెక్టరేట్ సి-విభాగం అధికారులు అందజేశారు.

బ్యాడ్జీలు, కేంద్రంలోకి అనుమతి, గుర్తింపు కార్డులు వివిధ రకాల సామగ్రిని అందించారు. కార్యక్రమంలో సి-విభాగం పర్యవేక్షకుడు ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట వ్యవధిలో అభివృద్ధి పనులు పూర్తి: ఐటీడీఏ పీవో


పార్వతీపురం : నాబార్డు ఆర్థికసాయంతో చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తిచేయాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ పీవో లక్ష్మీశ హెచ్చరించారు.

పార్వతీపురంలోని తన కార్యాలయంలో గుత్తేదారులు, ఇంజనీరింగు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. నాబార్డు నిధులతో చేపట్టిన పనుల జాప్యానికి కారణాలపై ఆయన సమీక్షించారు. అనుకున్న సమయానికి ముందే పనులు పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. గిరిజనప్రాంతంలో ఇసు కరీచులు లేకపోవడం వల్ల పనులకు ఇసుక కొరత ఎదురవుతోందని గుత్తేదారులు చెప్పారు. అభివృద్ధి పనుల కోసం నిర్దేశించిన రేవుల నుంచి ఇసుకను తరలించకుండా స్థానికులు అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అటువంటి ఇబ్బందులేవీ లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని పీవో హామీ ఇచ్చారు. ఏజన్సీప్రాంతంలో పనిచేయడానికి నైపుణ్యం ఉన్న పనివారు రావడంలేదని కొందరు చెప్పగా. గిరిజన ప్రాంతంలో శిక్షణ పొందిన నైపుణ్యం గలవారు ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. నిర్మాణ సామగ్రిని అనుకూలమైన ధరలకు ఇప్పించేందుకు సహకరిస్తామన్నారు. నెల వ్యవధిలో రూ.50లక్షల విలువైన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. డిసెంబరు నెలఖారుకు రూ.2 కోట్లు విలువైన పనులు పూర్తిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలున్నాయని, వాటిని అమలుచేయాలని కోరారు. ఎవరి పరిధిలో పనులు మందకొడిగా సాగితే.. వాటిని పర్య వేక్షిస్తున్న సహాయక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వహక ఇంజనీర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఉపాధిహామీ పథకం కింద మంజూరైన రహదారులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు గ్రామపంచాయతీలను సిద్ధంచేయాలని పీవో లక్ష్మీశ ఆదేశించారు.

## ప్రజాజీవనాన్ని స్పందింప చేసిన మోదీ..: కాంగ్రెస్

కడప : పెద నోట్ల రద్దీ, జీఎస్టీ లాంటి అమలు చేసి ప్రజా జీవనాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందింప చేశారని పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఇందిరాగాంధీ శతజయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి అన్నారు. జిల్లాకు వచ్చిన ఆయన ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి మాటలు చెప్పి ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ఇందిరాగాంధీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమలు నిర్వహిస్తామన్నారు. నవంబరు 5వ తేదీన విద్యార్థులకు ఇందిరాగాంధీ జీవిత చరిత్రపైన పోటీ పరీక్షలుంటాయన్నారు. అందులో విజేతలకు నవంబరు 19వ తేదీన ఇందిరాగాంధీ శతజయంతి రోజు బహుమతులు ఇస్తామన్నారు. మొదటి బహుమతి రూ.5 వేలు, రెండో బహుమతి 3 వేలు, మూడో బహుమతి కింద రూ.2 వేలు ఇస్తామన్నారు.మిగిలిన వారికి ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తార్, పీసీసీ సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివా సరావు, జిల్లా నాయకులు విజయభాస్కర్, చార్లెస్, చాన్ అలి, సుజాతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తేమతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



నల్గొండ : తేమ శాతం పేరుతో మార్కెట్ అధికారులు మూడు రోజులుగా నల్గొండ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు చేయటం లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డుపై బైఠాయించారు. అదే సమయంలో అటువైపు వెళుతున్న సీఎల్పీ ఉపనేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రైతుల సమస్యను తెలుసుకుని వారితో కలిసి రహదారిపై కూర్చున్నారు. మార్కెట్ అధికారులు అక్కడికి చేరుకుని తేమ శాతం అధికంగా ఉండటం వల్లే ధాన్యం ఖరీదు చేయటం లేదని చెప్పారు. స్పందించిన కోమటిరెడ్డి.. జిల్లా అధికారులు వచ్చి యార్డులో ఉన్న ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసే వరకు ఇక్కడి నుంచి కదలబోమని స్పష్టం చేశారు. జేసీతో ఫోన్‌లో మాట్లాడినా ఎమ్మెల్యే అక్కడి నుంచి కదలలేదు. ఆ తర్వాత పోలీసులు కలగజేసుకుని కోమటిరెడ్డిని అక్కడి నుంచి తరలించేందుకు యత్నించగా.. తనను ముట్టుకుంటే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. రైతు సమస్యలు పరిష్కరించకపోతే ఇక్కడే నిరాహారదీక్షకు పూనుకుంటానని చెప్పటంతో పోలీసులు వెనక్కి తగ్గారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దహనం చేశారు. ఘటనాస్థలికి ఆర్డీవో వెంకటాచారి చేరుకుని పలు దఫాలుగా కోమటిరెడ్డితో చర్చలు జరిపారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తానని హామీ ఇచ్చారు. ఇంతలో జేసీ నారాయణరెడ్డి అక్కడికి చేరుకుని కోమటిరెడ్డితో మాట్లాడారు. తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. జేసీ స్పందిస్తూ ఇప్పటికే నాలుగు కాంటాలతో కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, రైతులకు నష్టం జరగకుంగా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి మార్కెట్‌లోకి వెళ్లి రైతులతో మాట్లాడారు. రైతే రాజు అని చెబుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏనాడు రైతుల కోసం పనిచేయలేదని విమర్శించారు. అధికారుల మిషన్లతో కొనుగోలు చేస్తే ఒక రకమైన తేమ శాతం.. మిల్లర్ల మిషన్లతో కొలిస్తే మరొక రకమైన తేమ శాతం ఎలా వస్తుందని ప్రశ్నించారు. రైతులు చాలా హాయిగా ఉన్నారని, కాంగ్రెస్ నాయకులు పనిలేక మాట్లాడుతున్నారని మంత్రి హరీష్‌రావు మాట్లాడడం సరికాదన్నారు.

సీఎం కేసీఆర్‌కు ఎన్నికలు, సీట్లు, అధికారం అనే విషయాలు తప్ప ప్రజా సమస్యలు పట్టవని పేర్కొన్నారు. గొర్రెలు, బర్రెలు ఇవ్వకుండా రైతులకు మద్దతు ధర సక్రమంగా అందిస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. తెరాస ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కుటుంబమే పెత్తనం చెలాయిస్తోందని ధ్వజమెత్తారు.

## ఐక్యంగా సాగితే అధికారం

భీమవరం : జనాభాలో 55 శాతమున్న బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉండటానికి సరైన నాయకత్వం లేకపోవడమే కారణమని, ఇప్ప ట్నుంచి ఐక్యంగా ముందుకెళ్తే భవిష్యత్తులో అధికారం చేరువవుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు అన్నారు. భీమవరం పట్టణంలోని ఏఎంసీ ఆవరణలో భాజపా ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో బీసీ చ్కైతన్య మహాసభ జరిగింది.

పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కోమటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 70 ఏళ్ల పాలనకు భిన్నంగా ప్రధాని మోదీ బీసీల సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకొని పలు విభాగాల్లో రుణ సదుపాయం కల్పించి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారన్నారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీసీ సామాజిక వర్గీయులే అధికమని, అయితే నాయకుల కొరత ఉందని నరసాపురం పార్లమెంట్ సభ్యుడు గోకరాజు గంగరాజు అన్నారు. ఐక్యంగా ముందుకెళ్తే సాధించలేనిది ఏదీ ఉండదని, ఆ దిశగా అన్ని సామాజిక వర్గాలవారు సంఘటితంగా కృషి చేయాలన్నారు. నేడు సమాజంలో బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారెందరో ఉన్నత విద్య అభ్యసించి పలు రంగాల్లో స్థిరపడినా ప్రోత్సహించేవారు లేక కొన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నారని అన్నారు. అందుకే ప్రధాని మోదీ బీసీ సామాజిక వర్గాలకు న్యాయం చేసేలా బీసీ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించేందుకు క ృషి చేశారని అన్నారు. దీనికి లోక్‌సభ ఆమోదం లభించిందని, రాజ్యసభలో కాంగ్రెస్ అడ్డుకుంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కంతేటి సత్యనారాయణ రాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బాబ్జీ, పీవీఎస్ వర్మ, రవీంద్రరాజు, జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, నేరెళ్ల పెదబాబు, మూర్తిరాజు, శరణాల మాలతీరాణి, తోట గంగరాజు, కొల్లాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ అవగాహన అత్యవసరమే..!

మీరు మిత్రుడితో కలిసి మాట్లాడుకుంటూ రోడ్డుమీద నడుస్తున్నారు. అకస్మాత్తుగా అతడు స్పృహ తప్పాడు... ఏం చెయ్యాలి? ఇంట్లో ఒక్కసారిగా తాతయ్య మాటల్లో తడబాటు కనిపించింది... ఎందుకని? ఆ మార్పు ప్రమాదకరమా? రోడ్డు మీద వెళ్తున్నపుడు అకస్మాత్తుగా ఒకరు ఫిట్స్‌తో పడిపోయారు... మనం ఏదైనా సాయం చెయ్యగలమా? ఎప్పుడూ లేనిది కడుపు పై భాగంలో నొప్పి అసిడిటి కావచ్చని అనుకుంటాము... అది నిజంగా అసిడిటినే అయి ఉంటుందా..? లేక మరేదైనా ప్రమాదకరక స్థితి కాదు కదా? ఇలాంటి వన్నీ ఒక్కోసారి అత్యవసర పరిస్థితులకు దారి తియ్యవచ్చు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం.., సమయానికి స్పందించడం... గురించిన వివరాలు

అత్యవసర పరిస్థితి చెప్పి రాదు; అది ఎప్పుడైనా ఎదురు కావచ్చు. ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎవరికైనా ఏర్పడనూ వచ్చు. అలాంటి స్థితిని ఎదుర్కోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. అది మనతో ఉన్న వారు అకస్మాత్తుగా స్పృహ తప్పటం, ఎవరికైనా షాక్ కొట్టడం, ఎవరైనా పై నుంచి కింద పడిపోవడం, ఎప్పుడూ లేని విధంగా కడుపులో నొప్పి రావడం, ఇంట్లో ఎవరికైనా స్ట్రోక్ రావడం, రోడ్డు మీద ఎవరికైనా ఫిట్స్ రావడం ఇలా అత్యవసర స్థితి ఎప్పుడైనా ఏరూపంలోనైనా ఎదురు కావచ్చు. అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు ఎలా స్పందించాలనే విషయాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.

**స్పృహ తప్పితే...**


అనుకోకుండా మన వెంట ఉన్న వారు స్పృహ తప్పి పడిపోతే ముందుగా మనకు చాలా కంగారు కలుగుతుంది. ఏం చెయ్యాలో తోచదు. అయ్యో...అయ్యో... అనడం మినహా వెంటనే కర్తవ్యం బోధపడదు. అయితే స్పృహ తప్పిన వారిని ప్రమాదం నుంచి బయట పడెయ్యాలంటే అన్నింటికంటే ముందుగా మనం అలా కంగారు పడకుండా ఉండడం అవసరం. ఒకవేళ కంగారు పడినా వెంటనే సర్దుకోవాలి. పడిపోయిన వారిని గట్టిగా కుదిపి లేపి చూడాలి. గట్టిగా వారి పేరు పెట్టి పిలవాలి. ఒకవేళ వారు స్పందించగలిగితే అది ఒకింత మేలైన స్థితిగా భావించవచ్చు. ఎలాంటి స్పందన లేకపోయినట్టయితే సాయం కోసం ఎవరినైనా అభ్యర్థించడం మంచిది.

గొంతు కింద చెయ్యి పెట్టి అక్కడ కొట్టుకునే నాడిని పరీక్షించి చూడాలి. ఇక్కడ కొట్టుకునే నాడిని కెరొటెడ్ పల్స్ అంటారు. అక్కడి నాడీ స్పందన కనిపించకపోతే వెంటనే కార్డియోపల్మనరీ రీ సజిటేషన్(సీపీఆర్) అనే ప్రథమ చికిత్స చెయ్యాలి. ఇందులో భాగంగా ఒకచేతి మీద మరో చేతిని ఉంచి బాధితుడి ఛాతి మధ్య భాగంలో బలంగా ఒత్తిడి కలిగించాలి. ఈ ఒత్తిడి ఎంత బలంగా ఉండాలంటే లోపలికి ఛాతిని ఒత్తినపుడు అది దాదాపు రెండు అంగుళాల మేర లోపలికి వెళ్లాలి. అలా 30 సార్లు ఒత్తిడి కలిగించిన తర్వాత బాధితుడి ముక్కు మూసేసి నోటిని నోటితో మూసేసి బలంగా రెండు సార్లు ఊపిరి తిత్తులలలోకి గాలి ఊదాలి. ఇలా వంద సార్ల వరకు ఒత్తిడి కలిగించాలి. గాలి ఊదాలి. ఇది 30:2 నిష్పత్తిలో ఉండాలి. అంటే 30 సార్లు ఒత్తిడి కలిగించి 2 సార్లు గాలి ఊదాలి. ఇలా 5 నిమిషాలు చేసి తిరిగి సీపీఆర్ కొనసాగించాలి. నాడి తిరిగి కొట్టుకోవడం మొదలు పెట్టే వరకు ఈ చికిత్స కొనసాగించాలి.


ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫ్యూజర్ ఉపయోగిం చవచ్చు. ఇది ఆ సమయంలో షాక్ అవసరమా కాదా అనేది కూడా నిర్ణయిస్తుంది. దీనిలో మూడు బటన్స్ ఉంటాయి. మొదటిది ప్యాడ్స్‌ను బాధితులకు అమర్చడానికి, రెండోది హృదయస్పందనను విశ్లేషించడానికి, మూడోది షాక్ అవసరమా కాదా నిర్ణయించడానికి ఉపయోగపడతాయి. దీనిని ఎవరైనా ఉపయోగించవచ్చు. నిజానికి ఇది అన్ని పబ్లిక్ ప్లేస్‌లలో అందుబాటులో ఉండాలి.

**మూర్ఛ**

మూర్ఛతో బాధపడేవారిని చూసినపుడు చాలా భయం కలుగుతుంది. ఎలా స్పందించాలో కూడా అర్థం కాదు. అందరూ ఒకరకమైన ఆందోళనతో చుట్టూ చేరతారు. కొంత మంది కాస్త ధైర్యం చేసి వారి చేతికి ఏ ఇనుప వస్తువునో, తాళం చేతుల గుత్తినో అందించేందుకు ప్రయత్నం చేస్తారు. అయితే దీనితో పెద్దగా ప్రయోజనం లేదనేది నిపుణుల మాట. ఎవరికైనా మూర్ఛ వచ్చినపుడు కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు పాటించడం వల్ల రోగికి కొంత ఉపశమనం కలిగించిన వారిమవుతాము.




# కిడ్నీ ఆరోగ్యానికి... వెజ్ ఫుడ్స్!



మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీ(మూత్ర పిండాలు)లు ప్రాధానమైనవి. ఇవి నిరంతరం రక్తంలోని వ్యర్థాలను వడకడుతూ.. మన శరీరంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంటాయి. వీటిని జాగ్రత్తగా కాపాడుకోవడం ప్రాణావసరం. ఒకసారి మూత్రపిండం పనితీరు మందగించి అది విఫలమవటం ఆరంభమైందంటే దాన్ని పూర్తిగా నయం చేయటం కష్టం. పైగా చికిత్సకు ఎంతో ఖర్చు అవుతుంది. మూత్రపిండం పూర్తిగా విఫలమైతే కృత్రిమంగా రక్తాన్ని శుద్ధి చేసుకుంటూ ఉండక తప్పదు. ఈ డయాలసిస్' కోసం నెలకు సుమారు రూ.4-5వేలు ఖర్చు అవుతాయి. అంతేకాకుండా ఇతర్రతా సమస్యలు ఏర్పడతాయి. చికిత్స తీసుకున్నా కిడ్నీ తిరిగి సమర్థంగా మారదు. గుండె జబ్బులు, అవయవాలు దెబ్బతినటం వంటివీ మొదలవుతాయి. పోనీ దెబ్బతిన్న మూత్రపిండాన్ని మార్పిడి చేయించుకోవాలంటే కిడ్నీ దాతలు దొరకటం కష్టం. ఆపరేషన్ పెద్ద ప్రయత్నమనుకుంటే ఇక ఆ రత్వాత జీవితాంతం వేసుకోవాల్సిన మందులకూ ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. ఎన్నో ఇబ్బందులు, దుష్ప్రభావాలు. ఇంత ఖర్చు చేసి చికిత్స తీసుకున్నా జీవనకాలమూ తగ్గవచ్చు. ఇలాంటి ప్రమాదాలన్నీ దరిచేరకుండా ఉండాలంటే ముందే మేల్కొని, అసలు కిడ్నీలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. శరీరం మొత్తాన్నీ శుచిగా, శుద్ధిగా ఉంచే సహజసిద్ధ యంత్రాలు కిడ్నీలు. అవి ఒక్కసారి పనిచేయమని మొరాయిస్తే.. ఆరోగ్యం అస్తవ్యస్తం అయిపోతుంది. అంతటి ప్రాముఖ్యం ఉన్న కిడ్నీలను కాపాడుకోవాలంటే ముందు జీవనశైలి ఆరోగ్యంగా ఉండాలి. జీవన శైలి ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు మంచి ఆహారం తీసుకోవాలి. కిడ్నీకు ఉపయోగపడే కొన్ని ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కిడ్నీ సమస్యలను అరకట్టవచ్చు. కిడ్నీలో రాళ్ళు ఏర్పడటం, కిడ్నీ ఇన్ఫెక్షన్ వంటి వాటికి దూరంగా ఉండొచ్చు. కిడ్నీని పదిలంగా ఉంచే కొన్ని ఆహారాలు మీ కోసం...

**క్యాబేజ్:** క్యాబేజ్ లో పొటాషియం మరియు విటమిన్ కె అధికంగా ఉంటుంది. క్యాబేజ్ మూత్ర పిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. సాధారణంగా క్యాబేజ్ ను మూత్రపిండాల డ్యామేజ్ ను అరికట్టడానికి మరియు మూత్రపిండాల పోషణకు ఒక మంచి సహజ ఔషధంగా ఉపయోగిస్తారు.

**రెడ్ గ్రేప్:** ఇది కిడ్నీ హెల్తీ ఫుడ్. అందువల్లే దీన్ని మీ డైలీ డైయట్ లో ఖచ్చింతా చేర్చుకోవాలి. రెడ్ గ్రేప్స్ లో అధికంగా ఫ్లవనాయిడ్స్ కలిగి ఉండి, బ్లడ్ కాట్స్ ను తగ్గిస్తాయి. రెడ్ గ్రేప్స్ తరచూ తీసుకోవడం వల్ల గుండె మరియు కిడ్నీ సంబంధిత వ్యాధులను తగ్గించే అవకాశాలు ఎక్కువ. రెడ్ గ్రేప్ శరీరాన్ని డిటాక్స్ చేయడానికి మరియు క్లీన్ చేయడానికి బాగా సహాయపడుతాయి.

**స్ట్రాబెర్రీస్:** రంగు రంగుల బెర్రీలు కిడ్నీలకు చాలా మంచిది. స్ట్రాబెర్రీ, రస్ బెర్రీ, బ్లూ బెర్రీ, క్రాన్ బెర్రీ ఏదైనా సరే మంచివే. యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నీషియం, విటమిన్ సి మరియు ఫైబర్ పుష్కలంగా ఉండే బెర్రీలు కిడ్రీ ఆరోగ్యానికి మాత్రమే కాదు కేన్సర్ కూడా మంచి ఔషధంగా పనిచేస్తాయి. వీటిలో బ్లాక్‌బెర్రీ తప్పించి మిగిలినవన్నీ తినతగినవే. స్ట్రాబెర్రీ, క్రాన్ బెర్రీస్, రాస్బెరీస్ మరియు బ్లూబెర్రీస్ అన్నింటిలోనూ కిడ్నీ ఫ్రెండ్లీ న్యూట్రీషియన్స్ మరియు యాంటీఇన్ ఫ్లమేటరి గుణాలు పుష్కలంగా ఉండి, వ్యాధి నిరోధకతను కలిగించి బ్లాడర్ ఫంక్షన్స్ సక్రమంగా పనిచేసేందుకు సహాయపడుతాయి.

**పార్స్లే** (Parsley) : వెజిటేరియన్స్ తప్పనిసరిగా తీసుకోవల్సిన ఆహారాల్లో ఇది ఒక ప్రధానమైన ఆహారం. ఇది కిడ్నీ ఆరోగ్యానికి మాత్రమే కాదు, మొత్తం శరీర ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఈ గ్రీన్ లీఫీ వెజిటేబుల్ ను కిడ్నీ స్టోన్ నివారించడంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇది కిడ్నీలను శుభ్రం చేసి మరియు శుద్దం చేస్తుంది.

**కాలీఫ్లవర్:** కిడ్నీలకు ఆరోగ్యకరమైన ఆహారం కాలీఫ్లవర్. కాలీఫ్లవర్ లో విటమిన్ సి పుష్కలం మరియు లో పొటాషియం కలిగి ఉంటుంది. అందువల్లే ఇది కిడ్నీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కిడ్నీలను శుభ్రం చేసి, డిటాక్సిఫై చేస్తుంది.

**ఆపిల్స్:** ఆపిల్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. ఇది జీర్ణక్రియకు బాగా సహాయపడుతాయి. మరియు అతి సులభంగా జీర్ణం అవుతాయి. వీటిలో ఫైబర్ మరియు యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి పూర్తి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి మూత్రపిండాలు నిర్విషీకరణం మరియు శుభ్రపరచడానికి బాగా సహాయపడుతాయి. మీరు డాక్టర్ కు దూరంగా ఉండాలంటే ప్రతి రోజూ ఒక ఆపిల్ తినడం మంచిది!

**బ్లూ బెర్రీస్:** కిడ్నీలను శుభ్రపరిచి మరియు శుద్ధి చేయు యాంటీ ఆక్సిడెంట్స్ మరియు యాంథోసైయనీడిన్స్

**అల్లం:** అల్లంలో యాంటీఇన్ఫమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లం మన శరీరంలోని రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తూ రక్తపోటును తగ్గిస్తుంది. అల్లం మన శరీరంలోని కండరాలని మెతక చేసి రక్తనాలాలని కండరాల ఒత్తిడినుండి విడిపిస్తుంది. అల్లంను పచ్చిగా తీసుకున్నా లేదా ఉడికించి తీసుకున్నా కిడ్నీలకు చాలా ఆరోగ్యంకరం. ఇది కిడ్నీలను శుభ్రపరుచుటలో, రక్తం శుద్ధిచేయడంలో బాగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఇది మధు మేహగ్రస్తులకు మరింత ఆరోగ్యకరం. వారి కిడ్నీలను ఆరోగ్యంగా ఉండేలా కాపాడుతుంది. కాబట్టి మూత్రపిండాల మొక్క ఆరోగ్యం కోసం ప్రతి రోజూ అల్లం చిన్న ముక్కను లేదా అల్లం రసంను సేవించడం మంచిది.

**రాస్బెర్రీస్:** రాస్బెర్రీస్ లో అలెర్జిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో బాగా సహాయపడుతుంది.

**క్రాన్ బెర్రీస్:** చెర్రీస్ లో అధికంగా విటమిన్స్ మరియు లోప్రొటీన్స్ కలిగి ఉంటాయి. చెర్రీస్ ను తరచూ తీసుకోవడం వల్ల శరీరంలోని పొటాషియం లెవల్స్ ను తగ్గించేదుకు సహాయపడుతుంది. దాంతో కిడ్నీ ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. మరియు యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ను నివారిస్తుంది.

**రెడ్ బెల్ పెప్పర్:** చాలా మంది వారికి తెలిసి మరియు తెలికుండానే కిడ్నీ వ్యాధులకు గురిఅవుతుంటారు. కిడ్నీ సంబంధిత వ్యాధుల నుండి రక్షణ పొందడానికి ఈ సూర్ ఫుడ్ ను మీ డైలీ డైయట్ లో చేర్చుకోవాలి. రెడ్ బెల్ పెప్పర్ లో పొటాషియం తక్కువగా ఉండి విటమిన్స్ (ఎ, సి మరియు బి6), ఫోలిక్ యాసిడ్ మరియు ఫైబర్ ఉండటం వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అంతే కాదు కొన్ని క్యాన్సర్ల ను ఎదుర్కొంటుంది.

**పెరుగు:** మన నిత్యజీవితంలో భాగమే అయినా కొందరు పెరుగు అవసరాన్ని గుర్తించరు. ప్రోటీన్లు, కేల్షియంలను అందిస్తూ, జీర్ణవ్యవస్థను సక్రమంగా ఉంచే పెరుగు ఆరోగ్యాన్ని సదా కాపాడటంలో ముందుంటుంది. బలమైన, చక్కని ఆరోగ్యానికి పెరుగు దివ్యమైనది. పెరుగులో కాల్షియం పుష్కలంగా లభిస్తుంది.పెరుగు రక్తంలోని కొలెస్టరాల్ శాతాన్ని తగ్గిస్తుంది. ఫంగస్ శరీరంలో చేరకుండా నివారిస్తుంది.

**ఆలివ్ ఆయిల్:** వివిధ రకాల ఆయిల్స్ లో ఆలివ్ ఆయిల్ ఆరోగ్యానికి మరియు గుండెకు ఎంత మేలు చేస్తుందో మనందరికీ తెలుసిన విషయమే. ఆలివ్ ఆయిల్ లో యాంటీఇన్ ఫ్లమేటరీ ఫాటీ యాసిడ్స్ కలిగి ఉండి కిడ్నీ ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతాయి. ఎగ్ వైట్ - ఎగ్ వైట్ లో అమినోయాసిడ్స్ మరియు లోఫాస్పరస్ అధికంగా కలిగి ఉంటాయి. గుడ్డులో తెల్లగా వుండే భాగం లో వుండే ఎమినో యాసిడ్లు కిడ్నీకి చాలా మంచిది. తెల్లటి భాగం మాత్రమే తినండి. అందుకే వీటిని కిడ్నీఆరోగ్యంగా ఉంచే ఆహారాల్లో దీన్ని కూడా సూపర్ ఫుడ్ గా లెకిస్తారు.

**గుమ్మడి విత్తనాలు:** గుమ్మడి విత్తనాలు గుమ్మడి విత్తనాలు, కిడ్నీలకు చాలా మంచి ఆహారం. కిడ్నీకి బలాన్ని ఇవ్వడమే కాక రక్త పుష్టిని కలిగిస్తుంది. : గుమ్మడి విత్తనాలు, కిడ్నీలకు చాలా మంచి ఆహారం. కిడ్నీకి బలాన్ని ఇవ్వడమే కాక రక్త పుష్టిని కలిగిస్తుంది. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేదుకు ఉపయోగపడే యాంటీఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ ఇందులో పుష్కలంగా ఉన్నాయి. వీటిలో మెగ్నీషియం మెండుగా వుంది. ఇంకా మినరల్స్ అత్యధికంగా పోగుపడ్డ గింజలు. అంతేకాదు వీటికి ఆహారంలో భాగస్వామ్యం కల్పిస్తే మన జీవితకాలం మరింత పెరుగుతుందట!

# పోషకాల రేడు నేరేడు



ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ చూసినా కరర్ ఫుల్‌గా నేరేడు పండ్లతో కళకళ లాడుతున్నది. వర్షాకాలం మొదలైతే చాలు..నేరుడు పండ్ల సీజన్ ప్రారంభ మవుతుంది. ప్రతి సీజన్‌లోనూ ఆ సీజన్‌కు మాత్రమే పరిమితమైన కొనని పండ్లు, పువ్వులు లభిస్తుంటాయి. అలా వర్షా కాలంలో నేచర్ మనుకు గిఫ్ట్‌గా ఇచ్చిన అమేజింగ్ అండ్ హెల్తీ ఫ్రూట్స్‌లో నేరేడుపండు ఒకటి. చూడటానికి నల్లగా, నిగనిగలాడుతూ ద్రాక్ష పండ్లలా నోరూరిస్తుండే నేరుడు పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. నేరేడు పండ్లు పిల్లలకు మాత్రమే కాదు, పెద్దలందరికీ కూడా చాలా అరోగ్యకరం. నేరేడు పండ్లలో పోషకాలు మెండుగా ఉంటాయి. కేవలం పండే కాదు, నేరేడు చెట్టు ఆకులు, గింజలు, బెరడు..ఇలా అన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. నేరేడు మధుమేహం, క్యాన్సర్ వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఇంతటి ప్రత్యేకత ఉన్న నేరేడులో ఉండే ఇతర పోషక విలువలేమిటో ? అవి ఆరోగ్యానికి ఏవిధంగా మేలు చేస్తాయో తెలుసుకుందాం...

**ఆరోగ్యానికి సరిజోడు:** నేరేడు ప్రయోజనాల గురించి తెలుసుకునే ముందు బాగా పండిన నేరేడు పండులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ పుష్కలంగా లభిస్తాయి. ఇతర పండ్లతో పోల్చి చూస్తే మినరల్స్ అధికంగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి, దీన్ని తినడం వల్ల బరువు పెరుగుతామన్న దిగులు కూడా ఉండదు. నేరేడు గింజల నుండి కూడా అధిక సంఖ్యలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొద్ది మొత్తంలో క్యాల్షియం, విటమిన్ బి, సి, ఐరన్ లు కూడా లభిస్తాయి. ప్రతి వంద గ్రాముల నేరేడు పండ్లలో రెండు మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. శరీరానికి రోజుకి కావల్సిన విటమిన్ సి నలభై% మిల్లీగ్రాములె%తే.. వందగ్రాముల నేరేడులో 18 మిల్లీగ్రాముల దాకా ఉంటుంది. కెరోటిన్, ఫైటోకెమికల్స్ (యాంటీఆక్సిడెంట్లు), మెగ్నీషియం, పొటాసియం, పీచుపదార్థాలు, మొద లైన పోషకాలన్నీ కూడా నేరేడు నుంచి మనకు లభిస్తాయి.

**ఆకుల్లోనూ యాంటీ బ్యాక్టీరియా:**


అలాగే నేరేడు చెట్టుకు ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు దంతాలను స్ట్రాంగ్ గా ఉంచడంతో పాటు చిగుళ్ల సమస్యలను తగ్గించ డంలో కీలక పాత్ర పోషిస్తాయి. లివర్ సమస్యలను మెరుగు పరుస్తుంది: నేరేడు పండులో ఉండే గుణాలు కాలేయం యొక్క పనితీరును మెరుగుపరుస్తుంది. ఈ పండులో ఉండే నేచురల్ ఆమ్లాలు జీర్ణశక్తిని పెంచడంలో గ్రేట్‌గా సహాయ పడుతాయి.

**కోరింత దగ్గు నివారిస్తుంది:** వర్షాకాలంలో జలుబు, దగ్గు..వంటి ఆరోగ్య సమస్యలు రావడం సహజం. నేరేడు కూడా వర్షాకాలంలో లభించే పండు కాబట్టి, వీటిని తినడం వల్ల జలుబు, కోరింత దగ్గు, దీర్ఘకాలంగా వేధించే దగ్గు, ఆస్తమా..లాంటి సమస్యలను నుంచి విముక్తి పొందవచ్చు. అంతేకాదు పైల్స్ నివారణకూ తోడ్పడుతుంది. ఈ సీజన్‌లో నేరేడు పండును రోజూ ఉదయం ఉప్పుతో పాటు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. పైల్స్ సమస్యతో బాధపడుతున్న వారు నేరేడు పండును తేనెతో పాటు తీసుకుంటే మంచిది.

**ఇమ్యూనిటి పెంచుతుంది:** వర్షాకాలంలో వచ్చే వివిధ జబ్బుల నుండి శరీర ఆరోగ్యాన్ని కాపాడుకొనే శక్తిని నేరేడు అందిస్తుంది. క్యాన్సర్ నివారిణినిగానూ పనిచేస్తుంది. నేరేడులో ఉండే బయోయాక్టివ్ ఫోటో కెమికల్స్, పాలిఫినోల్స్ క్యాన్సర్ రాకుండా నివారిస్తాయి. కీమోథెరఫీ వంటి క్యాన్సర్ చికిత్సలు చేయించుకునే సమయంలో నేరేడు పండ్లను ఆహారంగా తీసుకోవటం వల్ల చక్కటి ప్రయోజనం ఉంటుంది. క్యాన్సర్ రాకుండా రక్షస్తుంది.

**డయాబెటిస్ కంట్రోల్ చేస్తుంది:** డయాబెటిస్‌ను అదుపులో ఉంచడానికి ఆయుర్వేద మందుల్లో నేరేడు పండు గింజల్ని వాడతారు. అంతేకాదు డయోరియాతో బాధపడేవారికి నేరేడు చక్కటి పరిష్కార మార్గం. నేరేడు పండ్ల గింజలను పొడిగా చేసుకునిమజ్జిగలో కలుపుకుని తాగితే సమస్య నుంచి బయటపడొచ్చు. నేరేడు చెట్టు బెరడును మెత్తగా నూరి కాషాయంలా తయారుచేసుకుని దానిలో తేనె కలుపుకుని తీసుకున్నా డయేరియా నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

## వేడినీటి స్నానం ఎక్సర్‌సైజుతో సమానం



లండన్: రోజంతా పనిచేసి అలసిపోయి ఇంటికి రాగానే వేడి నీటితో స్నానం చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది. అలసట నుంచి శరీరం, ఒత్తిడి నుంచి మనసు ఉపశమనం పొందుతుంది. ఇవన్నీ మనకు తెలిసిన విషయాలే. కానీ వేడినీటితో స్నాన్నం.. చిన్నపాటి ఎక్సర్‌సైజుతో సమానమని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. అంతేకాదు.. ప్రతిరోజూ వేడినీటితో స్నానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా ఉంటామని, రక్తపోటు, మధుమేహం వంటివి కూడా తగ్గుతాయంటున్నారు.

2,300 మందిపై పరిశోధన చేసి ఈ నిర్ణయానికి వచ్చారు. పరిశోధన కోసం ఎంపికచేసిన వారితో 30 నిమిషాలు బ్రిస్క్‌వాక్ చేయించారు. దీంతో వారిలో 140 కేలరీలు ఖర్చయినట్లు గుర్తించారు. ఆ తర్వాత వేడినీటితో సంపూర్ణ స్నానం చేయమన్నారు.

ఈసారి కూడా 140 కేలరీలు ఖర్చయినట్లు గుర్తించారు. అంటే ఓ వేడి నీటి స్నానం.. 30 నిమిషాల బ్రిస్క్ వాకింగ్‌తో సమానమని తేల్చారు. అయితే అరగంట సైక్లింగ్ చేస్తే 630 కేలరీలు ఖర్చవుతాయని, వేడి నీటి స్నానంతో ఇంత పెద్దమొత్తంలో కేలరీలు ఖర్చు కాలేవని గుర్తించారు.

# చిత్రభాను

# ఆ ముగ్గురు అడిగితే మారుమాట్లాడను : తేజ



చిన్న చిత్రాలతో పెద్ద విజయాలందుకొని టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న దర్శకుడు తేజ. ఒకప్పుడు తిరుగులేని విజయాలు అందుకున్న ఈ డైరెక్టర్.. ఆ తరవాత వెనకబడిపోయారు. తాజాగా నేనే రాజు నేనే మంత్రి సినిమాతో మళ్లీ ఫాంలోకి వచ్చారు. ప్రస్తుతం వెంకటేశ్‌తో ఒక సినిమా, బాలయ్యతో ఎన్టీఆర్ బయోపిక్ తేజ చేతిలో ఉన్నాయి. ఇదిలా ఉంటే తన సినిమా ప్రస్థానం.. అనుభవాలు.. ఒడిదుడుకుల గురించి ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేజ వెల్లడించారు. ముఖ్యంగా తన సినిమా జీవితంలో ముగ్గురు వ్యక్తుల పాత్రలు కీలకమని చెప్పుకొచ్చారు. నాలుగంతస్తుల ఇంటి నుంచి నడి రోడ్డు మీదకు వచ్చినవాణ్ని. ఎత్తుపల్లాలు నాకేం కొత్త కాదు. కానీ నా సినీ ప్రయాణంలో ముగ్గురు వ్యక్తు గురించి ఇక్కడ నేను ప్రస్తావించాలి. దర్శకత్వం గురించి నీకేం తెలుసు అని అడగకుండా అవకాశం ఇచ్చారు రామోజీరావు. మా అబ్బాయి చనిపోయిన తరవాత సినిమా ఇచ్చి నన్ను ఆదుకున్నారు వి.ఆనందప్రసాద్.

పరాజయాలు ఉన్నా పట్టించుకోకుండా సినిమా చేయమని నా మీద నమ్మకముంచారు సురేష్‌బాబు. ఈ ముగ్గురు ఎప్పుడు పిలిచి సినిమా చేయమన్నా మారుమాట్లాడకుండా చేస్తాను, అది నా బాధ్యత అని తేజ చెప్పారు.

సినీ పరిశ్రమలో తమ పనితనం మీద దృష్టికంటే పక్కవాళ్లు ఏం చేస్తున్నారన్న ఆరాతీసేవారే ఎక్కువ మంది అని తేజ అన్నారు. కానీ తనకు అలాంటివేమీ పట్టవని చెప్పారు.

# పవర్‌ఫుల్ రోల్‌తో సుదీప్ హాలీవుడ్ ఎంట్రీ



ఒకప్పుడు బాలీవుడ్ స్టార్స్‌కి మాత్రమే హాలీవుడ్ సినిమాల్లో అవకాశాలొచ్చేవి. హాలీవుడ్ చిత్రాల్లో నటించిన భారతీయ నటీనటుల జాబితాలో ఎక్కువ శాతం బాలీవుడ్ నటీనటులకే చోటు దక్కేది. కానీ ఇటీవల కాలంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. హమ్ కిసీసే కమ్ నహీ అంటూ సౌతిండియన్ స్టార్స్ కూడా హాలీవుడ్ చిత్రాల్లో అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ఆ కోవలోనే తాజాగా కన్నడ స్టార్ హీరో కిచ్చ సుదీప్ కూడా తాజాగా ఓ హాలీవుడ్ చిత్రానికి సైన్ చేశాడని శాండల్‌వుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఎడ్డి ఆర్య అనే హాలీవుడ్ డైరెక్టర్ తెరకెక్కించనున్న రైజెన్ అనే సినిమాలో సుదీప్ ఓ ఆర్మీ ఆఫీసర్ పాత్ర పోషించనున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే ఆస్ట్రేలియా నుంచి బెంగుళూరు వచ్చిన డైరెక్టర్ ఎడ్డి ఆర్య అక్కడే సుదీప్‌తో స్క్రిప్ట్ గురించి చర్చించినట్టు సమాచారం. అంతేకాకుండా రైజెన్ మేకర్స్ ఆల్రెడీ సుదీప్‌తో ఫోటో షుట్ సైతం పూర్తిచేసుకున్నారు. ఇక దీనిపై ఓ అధికారిక ప్రకటన మాత్రమే వెలువడాల్సి వుందంటున్నాయి కన్నడ సినీవర్గాలు.

ప్రస్తుతం సుదీప్ విలన్ అనే సినిమాతో బిజీగా వున్నాడు. ఆ తర్వాత ఫైల్వాన్ అనే మరో సినిమా చేయనున్నాడు. వీటి తర్వాతే రైజెన్ సినిమా చేసే అవకాశాలున్నాయట.

# మహేష్‌తో మరోసారి..!



సూపర్ స్టార్ మహేష్ బాబు తనతో కలిసి నటించిన హీరోయిన్లను రిపీట్ చేసిన సందర్భాలు చాలా తక్కువ. ముఖ్యంగా సెంటిమెంట్లను ఫాలో అయ్యే సూపర్ స్టార్ తన ఫ్లాప్ సినిమాల హీరోయిన్లను రిపీట్ చేయటం మరింత అరుదు. కానీ ఓ ఫ్లాప్ సినిమాలో తనకు జోడీగా నటించిన హీరోయిన్ ను రిపీట్ చేసేందుకు రెడీ అవుతున్నాడట సూపర్ స్టార్. స్పైడర్ లాంటి భారీ డిజాస్టర్ లో తనతో జోడి కట్టిన రకుల్ తో మరోసారి స్క్రీన్‌షేర్ చేసుకోవాలని భావిస్తున్నాడు మహేష్. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో భరత్ అనే నేను సినిమాలో నటిస్తున్న మహేష్, తరువాత వంశీ పైడిపల్లి దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమైన ఈ సినిమాకు నటీనటుల ఎంపిక జరుగుతోంది. అయితే ఈ సినిమాలో మహేష్‌కు జోడిగా మరోసారి రకుల్ ప్రీత్ సింగ్‌ను తీసుకోవాలని భావిస్తున్నారట. మరి ఈ సినిమాతో అయినా మహేష్, రకుల్ జోడి హిట్ పెయిర్ అనిపించుకుంటుందేమో చూడాలి.

# నిహారిక.. నాన్న కూచి



ముద్దపప్పు ఆవకాయ వెబ్‌సిరీస్‌తో నటిగా పరిచయమైన మెగా హీరోయిన్ నిహారిక. ఈ సిరీస్‌తో ఆమెకు మంచి గుర్తింపు లభించింది. దీని తర్వాత ఆమె నాన్న కూచి అనే మరో వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నారు. ఇందులో నిహారిక తండ్రి, సీనియర్ నటుడు నాగబాబు ఆమె తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఇవాళ నాగబాబు పుట్టినరోజు సందర్భంగా నాన్న కూచి ట్రైలర్‌ను విడుదల చేశారు. తండ్రికుమార్తె అనుబంధంతో ఈ సిరీస్‌ను రూపొందిస్తున్నట్లు వరుణ్‌తేజ్ ట్వీట్ చేశారు.

బి. ప్రణీత్ నాన్న కూచికి దర్శకత్వం వహిస్తున్నారు.

# కమల్, రజనీలకు ఓటేయను : ప్రకాశ్‌రాజ్



ప్రకాశ్‌రాజ్ ఏ విషయాన్నైనా సూటిగా కుండ బద్దలుకొట్టినట్లు చెబుతారు. ఎప్పుడూ సినిమాలతో బిజీగా ఉండే ఆయన.. ఈ మధ్య మీడియాలోనూ బాగా కనిపిస్తున్నారు. ఆ మధ్య తమిళనాడు రైతులకు అండగా నిలిచి ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్నారు. ఆ తరవాత గౌరీ లంకేశ్ హత్య కేసులో బీజేపీ ప్రభుత్వాన్ని కడిగేశారు. తాజాగా మెర్సల్ సినిమాలో జీఎస్టీ వివాదంపై కూడా తన గొంతును వినిపించారు. ఇలా ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే సామాజిక అంశాలపై కూడా ప్రకాశ్‌రాజ్ స్పందిస్తున్నారు. ఈ క్రమంలో సినీ నటులు రాజకీయాల్లోకి రావడంపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకాశ్‌రాజ్.. కమల్ హాసన్, రజనీకాంత్, పవన్ కళ్యాణ్ రాజకీయ రంగప్రవేశంపై మాట్లాడారు. వ్యక్తిగతంగా కమల్, రజనీలకు నేను అభిమానిని. వాళ్లు ఏంచేసినా నా అభిమానం తగ్గదు. కానీ ఓటేసేటప్పుడు ఎరికో అభిమానిగా ఓటేయను అని ప్రకాశ్‌రాజ్ అన్నారు. ఎన్నో సమస్యలున్న మన లాంటి దేశంలో ప్రజాప్రతినిధి కావడానికి నటుడనే అర్హత ఒక్కటీ చాలదన్నారు. రాజకీయాల్లోకి వస్తే పవన్ కళ్యాణైనా, మరొకరైనా తమ ప్రణాళికలతో జనంలో నమ్మకం కలిగించాలని చెప్పారు. ఎవరైనా తనను తాను నాయకుణ్ని అనుకుంటే కుదరదు, జనం అనుకుంటేనే ఎవరైనా లీడర్ అని ప్రస్తుతం రాజకీయాల్లోకి వస్తున్న తారలందరికీ చురకలంటించారు. వాస్తవానికి కొద్ది రోజుల క్రితం చెన్నైలో జరిగిన ప్రముఖ నటుడు శివాజీగణేశన్ స్మారక మందిరం ప్రారంభోత్సవంలో రజినీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రాజకీయాల్లో రాణించడానికి సినిమా ఇమేజ్ మాత్రం సరిపోదని, ఇంకా ఏదో కావాలని అన్నారు. అదేంటో తనకు నిజంగా తెలియదని, బహుశా కమల్ హాసన్‌కు తెలుసేమోనని చమత్కరించారు. ఇప్పుడు ప్రకాశ్‌రాజ్ కూడా అదే అభిప్రాయాన్ని వెల్లడించారు.

# కామెడీ, సాంగ్స్ లేకుండా యంగ్ హీరో ప్రయోగం



స్టార్ వారసుడిగా సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన మంచు మనోజ్, నటుడిగా మంచి మార్కులు సాధించినా, సక్సెస్ సాధించటంలో మాత్రం ఫెయిల్ అవుతున్నాడు. రొటీన్ ఫార్ములాకు భిన్నంగా సినిమాలు చేస్తున్న మనోజ్ మరో ప్రయోగాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు.

ఎల్టీటీయి నాయకుడు ప్రభాకరన్ జీవితకథ ఆధారంగా తెరకెక్కుతున్న ఒక్కడు మిగిలాడు సినిమాలో ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. ఈ సినిమాలో పభ్రాకరన్ పాత్రతో పాటు విద్యార్థి నాయకుడిగా నటిస్తున్నాడు మనోజ్. సినిమా విశేషాలపై అభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సినిమాలో కామెడీ, పాటలు ఉండవని కేవలం ఒక్క బ్యాక్ గ్రౌండ్ సాంగ్ మాత్రమే ఉంటుందని క్లారిటీ ఇచ్చాడు. అంతేకాదు ఈ సినిమాలో ప్రేమకథ కూడా ఉండదని తెలిపారు. అజయ్ ఆండ్రూస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 10న రిలీజ్ అవుతోంది.

# సన్నీతో కాసేపు గడపడానికే ఈ సినిమా చేశా..: అర్బాజ్ ఖాన్



సన్నీతో కాసేపు గడపడానికే ఈ సినిమాలో నటించానని సల్మాన్ ఖాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్ అంటున్నాడు. అందాల తార సన్నీలియోని, అర్బాజ్ ఖాన్ జంటగా నటించిన కొత్తసినిమా 'తేరా ఇంతెజార్'. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ రికార్డు స్థాయిలో వ్యూస్ సంపాదిస్తోంది. అయితే ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న అర్బాజ్ ఖాన్.. వేదికపై సన్నీ గురించిన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. తాను ఈ సినిమాలో నటించడానికి గల ముఖ్య కారణం సన్నీలియోనితో కొంత సమయం గడపవచ్చని. ఆమె ఓ అద్భుతం అని అన్నాడు. రాజీవ్ వాలియా దర్శకత్వంలో వస్తున్న 'తేరా ఇంతెజార్' సినిమాకు అమన్ మెహతా, బిజల్ మెహతా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. నవంబర్ 24వ తేదీన ఈ సినిమా విడుదల కానుంది.

# ఫ్లాప్ దర్శకులకు ఓకె చెప్తున్నాడు..!



యంగ్ జనరేషన్‌లో మినిమమ్ గ్యారెంటీ హీరోగా ఎదుగుతున్న స్టార్ శర్వానంద్. ఇప్పటికే వరుస విజయాలతో సత్తా చాటిన శర్వా ఇటీవల మారుతి దర్శకత్వంలో మహానుభావుడు సినిమాతో మరోసారి ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం రాఘవేంద్ర రావు తనయుడు ప్రకాష్ కోవెలమూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న శర్వానంద్ తరువాత సుధీర్ వర్మ దర్శకత్వంలో మరో సినిమాకు అంగీకరించాడు. దర్శకుడిగా ప్రకాష్ ఇంతవరకు ఒక్క కమర్షియల్ హిట్ కూడా సాధించలేదు. సుధీర్ వర్మ కూడా తాజా చిత్రం కేశవతో ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాడు. ఈ ఇద్దరు దర్శకులతో పాటు మరో ఫ్లాప్ డైరెక్టర్‌కు ఓకె చెప్పాడు శర్వానంద్. అందాల రాక్షసి ఫేం హను రాఘవపూడి దర్శకత్వంలో శర్వానంద్ ఓ సినిమా చేయనున్నాడు.


అందాల రాక్షసి తరువాత కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో సక్సెస్ సాధించిన హను తరువాత లై సినిమాతో మరోసారి నిరాశపరిచాడు. ఇలా వరుసగా ఫ్లాప్ దర్శకులతో సినిమాలు చేస్తున్న శర్వానంద్ ఎంత వరకు ఆకట్టుకుంటాడో చూడాలి.

## కోహ్లి ఖాతాలో 9000 పరుగులు, డివిలియర్స్ రికార్డు బ్రేక్



కాన్పూర్ వన్డేలో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి అరుదైన రికార్డు నెలకొల్పాడు. రోహిత్ శర్మతో కలిసి 200 పరుగులకు పైగా భాగస్వామ్యాన్ని నెలకొల్పిన విరాట్.. ఈ క్రమంలోనే అతి తక్కువ వన్డేల్లో 9000 పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా రికార్డు నెలకొల్పాడు. 83 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కోహ్లి 9000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. విరాట్ 194 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించడం విశేషం. ఏబీ డివిలియర్స్ 205 ఇన్నింగ్స్‌ల్లో, గంగూలీ 228 ఇన్నింగ్స్‌ల్లో, సచిన్ 235 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించారు. మూడు ఫార్మాట్లలో కలిపి ఈ ఏడాది 2000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా కోహ్లి రికార్డు నెలకొల్పాడు. గతేడాది కూడా విరాట్ ఈ ఫీట్ సాధించాడు. వన్డేల్లో ఒకే కేలండర్ ఇయర్లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గానూ కోహ్లి రికార్డు నెలకొల్పాడు. 2007లో రిక్కీ పాంటింగ్ 1424 పరుగులు చేయగా.. ఇప్పుడు విరాట్ దాన్ని బ్రేక్ చేశాడు.

## ప్రముఖ చిత్ర నిర్మాత కన్నుమూత



మేడ్చల్: ప్రముఖ చిత్ర నిర్మాత, కమ్యూనిస్టు నాయకుడు అట్లూరి పూర్ణచంద్రరావు (92) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కమలానగర్‌లో తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.

తండ్రీ-కొడుకులు, స్త్రీ, కలవారి కోడలు, ఆడపడుచు, ఛోటా బహన్ (హిందీ) వంటి చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు.

# భారత్ సైన్యంలో శునకాలు



న్యూఢిల్లీ: నిందితులను, అనుమానాస్పద వస్తువులను, పేలుడు పదార్థాలను గుర్తించడంలో శునకాల పాత్ర కీలకం. ఇందుకోసం పోలీసులు, ఆర్మీ అధికారులు శునకాలకు శిక్షణ ఇస్తుంటారన్న విషయం తెలిసిందే. అయితే ఆర్మీలో శిక్షణ ఇచ్చే శునకాలు ఎక్కువగా లాబ్రడార్, జర్మన్ షెపర్డ్, బెల్జియం షెపర్డ్ జాతులకు చెందినవే ఉంటాయి.

కానీ తొలిసారి మేడ్ ఇన్ ఇండియా శునకాన్ని ఆర్మీలో నియమించనున్నారు. ఈ శునకం ముధోల్ జాతికి చెందినది. పొడుగ్గా తెల్లగా ఉండే ఈ రకం శునకాలను 1920ల్లో ఉత్తర కర్ణాటకలోని బగల్‌కోట్ ప్రాంతాన్ని పాలించిన ముధోల్ వంశానికి చెందిన ఘోర్పడే రాజులు పెంచేవారు.

వీటిని ఈ ఏడాది డిసెంబర్ నుంచి ఆర్మీలో నియమించనున్నట్లు అధికారులు వెల్లడించారు. మీరట్‌లోని ఆర్‌వీసీ (రీమౌంట్ వెటెరినరీ కార్ప్స్) అనే డిఫెన్స్ ఫోర్స్ ఇనిస్టిట్యూట్ ఈ శునకాలకు శిక్షణ ఇస్తోంది. ఇందుకోసం రెండేళ్ల నుంచి ఈ ఇనిస్టిట్యూట్ ఎనిమిది ముధోల్ జాతి కుక్కలకు శిక్షణ ఇస్తోంది. వాటికి శిక్షణ ఇవ్వడం కూడా సులువుగానే ఉంటుందని ఇనిస్టిట్యూట్ యాజమాన్యం వెల్లడించింది. ఏ టాస్క్ ఇచ్చినా 40 సెకన్లలో పూర్తిచేసే సామర్థ్యం వాటికి ఉంది. కానీ లాబ్రడార్, షెపర్డ్ జాతికి చెందిన శునకాలకు మాత్రం 90 సెకన్లు పడుతుంది.

**తొలిసారి కశ్మీర్‌లో..**

అన్ని రకాల శిక్షణల్లో ఈ శునకాలు అద్భుతమైన ప్రదర్శన ఇస్తున్నట్లుఆర్‌వీసీ అధికారులు పేర్కొన్నారు. ముధోల్ జాతికి చెందిన శునకాలు ఎంతటి కఠిన వాతావరణంలోనైనా బతకగలుగుతాయి. వాటి పళ్లకు కూడా కత్తెరకున్నంత పదును ఉంటుంది. శిక్షణ తర్వాత ట్రెయిల్ నిమిత్తం జమ్ముకశ్మీర్‌కు తరలించనున్నారు. దేశానికి సేవ చేయడానికి ఆర్మీలో శిక్షణ పొందుతున్న తొలి భారతీయ శునకాలు కూడా ఇవే కావడం విశేషం.

## 431 మంది పాక్ హిందువులకు దీర్ఘకాలిక వీసాలు

న్యూఢిల్లీ: పాకిస్థాన్ నుంచి వచ్చి మనదేశంలో చాలాకాలంగా ఉంటున్న 431 మందికి భారత ప్రభుత్వం దీర్ఘకాలిక వీసాలు ఇచ్చింది. వీరిలో ఎక్కువ మంది హిందువులే. దీర్ఘకాలిక వీసాలు మంజూరు చేయడంతో వీరు పాన్, ఆధార్ కార్డులు పొందే అవకాశంతో పాటు ఆస్తులనూ కొనుగోలు చేసేందుకు వీలుంటుందని హోం మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు. సొంతదేశంలో వేధింపుల కారణంగా పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి ఇండియాకు వచ్చే మైనారిటీలకు సహాయ పడాలన్న మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగానే ఈ చర్య తీసుకున్నారు. ఇటీవల కాలంలో భారత్-పాక్ మధ్య సంబంధాలు బాగా క్షీణించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, 431 మంది పాక్ జాతీయులకు సెప్టెంబర్ మాసంలో దీర్ఘకాలిక వీసాలు మంజూరు చేశామని, వీరంతా ఆ దేశంలో మైనారిటీ కమ్యూనిటీకి చెందిన వారని ఆ అధికారి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానం కింద చాలాకాలంగా ఇక్కడే ఉంటూ ప్రస్తుతం దీర్ఘకాలిక వీసాలు పొందిన పాక్, ఆఫ్ఘన్, బంగ్లాకు చెందిన మైనారిటీ హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రిస్టియన్లు ఇకనుంతి స్వయం ఉపాధి పొంది జీవనం సాగించేందుకు వీలుంటుంది.

## క్రికెటర్లకూ డోపింగ్ పరీక్షలు!

న్యూఢిల్లీః ఇక నుంచి క్రికెటర్లకు కూడా డోప్ టెస్ట్‌లు నిర్వహించాల్సిందిగా క్రీడా మంత్రిత్వశాఖ నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా)ని ఆదేశించింది. భారత గడ్డ మీద జరిగే దేశీయ, అంతర్జాతీయ టోర్నీలకు డోప్ టెస్టులు నిర్వహించాలని సూచించింది. బీసీసీఐ నిర్వహించే అన్ని టోర్నీలకు డోప్ కంట్రోల్ ఆఫీసర్లను పంపే పూర్తి అధికారం నాడాకు కట్టబెట్టారు. వీరు క్రికెటర్ల నుంచి రక్తం, మూత్ర నమూనాలను సేకరిస్తారు. ఇప్పటి వరకూ అన్ని వ్యవహారాల్లో స్వతంత్రంగా వ్యవహరించిన బీసీసీఐకి ఇదో రకంగా షాక్ అనే చెప్పొచ్చు.

క్రికెటర్లకు కూడా డోపింగ్ పరీక్షలు నిర్వహించాలని వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (వాడా) గతంలోనే ఐసీసీకి సూచించింది. భారత క్రికెటర్లకు డోపింగ్ టెస్టులు జరిపేందుకు నాడాను అనుమంతించాలని వాడా బీసీసీఐని కూడా కోరింది. ఈ విషయంలో విఫలమైతే నాడా గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించింది.

ఒకవేళ బీసీసీఐ డోపింగ్ టెస్టులకు అంగీకరించకపోతే కఠిన చర్యలకు కూడా వెనుకాడబోమని క్రీడల శాఖ కార్యదర్శి రాహుల్ భట్నాగర్ టైమ్స్ ఆఫ్ ఇండియాకు తెలిపారు. ఇప్పటికైతే భారత్‌లో జరిగే మ్యాచ్‌లకే దీన్ని పరిమితం చేస్తామని, తర్వాత విదేశాల్లో ఆడే మ్యాచ్‌లకు కూడా వర్తింపజేస్తామని ఆయన తెలిపారు. క్రీడల శాఖ గతంలో పంపిన మెయిల్స్‌కు బీసీసీఐ స్పందించలేదు. దీనర్థం మేం ఆ విషయాన్ని వదిలేశామని కాదు. ఎవరినైనా ఉపేక్షించబోమని రాహుల్ తెలిపారు.

ముందుగా ఈ సీజన్లో రంజీ ట్రోఫీ ఆడుతున్న క్రికెటర్లకు నాడా డోపింగ్ టెస్టులు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, డోపింగ్ పరీక్షల విషయమై బీసీసీఐ అధికారులు, సీఓఏ చైర్మన్ వినోద్ రాయ్‌ను నాడా ఇప్పటి వరకు సంప్రదించలేదు.

## వచ్చే నెలలో మోదీ, ట్రంప్ భేటీ!



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెలలో సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మనీలాలో జరిగే తూర్పు ఆసియా సదస్సు నేపథ్యంలో ఈ నేతలిద్దరూ సమావేశమవుతారని తెలుస్తోంది. ఆసియా పసిఫిక్‌లో అనుసంధానతను మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలతోపాటు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్షిస్తారని సమాచారం.

అమెరికా హోం శాఖ కార్యదర్శి ఇటీవల భారతదేశానికి వచ్చినపుడు ఆసియా పసిఫిక్‌లో అనుసంధానతపై చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. దక్షిణాసియాలో భారతదేశం సూపర్ పవర్ అనే సందేశాన్ని గట్టిగా వినిపించారు.

మోదీ వచ్చే నెల 12 నుంచి 14 వరకు మనీలాలో పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెల 12, 13 తేదీల్లో మనీలాలో ఉంటారు. మోదీ-ట్రంప్ భేటీలో ప్రధానంగా ఇండో-పసిఫిక్ రీజియన్, దక్షిణ చైనా సముద్రంలో చైనా కార్యకలాపాల ప్రభావంపై చర్చ జరిపే అవకాశం ఉంది. తూర్పు ఆసియా సదస్సు వచ్చే నెల 14న జరుగుతుంది.

## భయంగా ఉంది



అలహాబాద్: జైలు నుంచి విడుదలయ్యాక సమాజంలోకి రావాలంటే భయంగా ఉందని అంటున్నారు ఆరుషి తల్లిదండ్రులు రాజేశ్, నుపూర్ తల్వార్. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆరుషి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొన్న నుపూర్, రాజేశ్‌ను నిర్దోషులుగా తేలుస్తూ అలహాబాద్ కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. జైలు నుంచి విడుదలయ్యాక మొదటిసారి ఇద్దరూ అన్‌సాల్వ్‌డ్ ఆరుషి మర్డర్ అనే ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ప్రోగ్రామ్‌లో మాట్లాడారు. అన్నేళ్లు జైలో ఉండి వచ్చాక సమాజంలో తిరగాలంటే భయంగా ఉందన్నారు.

## భారీగా ఎర్రచందనం స్వాధీనం

నెల్లూరు: నెల్లూరు జిల్లాలో భారీగా ఎర్రచందనం పట్టుబడింది. మూడు నియోజకవర్గాల పరిధిలో పోలీసులు చేపట్టిన ఉమ్మడి దాడుల్లో రూ.కోటి విలువైన ఎర్రచందనం దుంగలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, 19 మంది నిందితులను అరెస్ట్ చేశామని ఆత్మకూరు డీఎస్పీ ఆంజనేయులురెడ్డి తెలిపారు. జిల్లా అధికారుల సమాచారం మేరకు ఆత్మకూరు, కావలి, గూడూరు డీఎస్పీలను అప్రమత్తమైనట్లు చెప్పారు. వారి ఆధ్వర్యంలో మర్రిపాడు, వెంకటగిరి, వింజమూరు మండలాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు వివరించారు. 81 ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్న మినీ లారీ, మహీంద్రా మ్యాక్స్ వాహనాలను, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

వీటి విలువ రూ.కోటికిపైగా ఉంటుందని తెలిపారు. పట్టుబడిన వారిలో కడప జిల్లా, తమిళనాడుకు చెందిన అంతర్రాష్ట్ర నిందితులు నలుగురు ఉన్నట్లు చెప్పారు. డక్కిలి, వెంకటగిరి, తమిళనాడుకు చెందిన కూలీలు ఉన్నారు.

దుంగలను చెన్నైకు తరలించి కంటైనర్ల ద్వారా విదేశాలకు పంపుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. స్మగ్లర్ల ఆస్తులను సీజ్ చేస్తామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఎర్రచందనం స్మగ్లర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు డీఎస్పీ ఆంజనేయులురెడ్డి వెల్లడించారు.

## గవర్నరు కుర్చీలో 11ఏళ్ల బాలుడు..!



పుదుచ్చేరి: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడిది ప్రత్యేక శైలి. శనివారం ఆమె కార్యాలయ సందర్శనకు వచ్చిన ఓ బాలుడికి అరుదైన గౌరవం లభించింది. స్వయంగా ఆమే బాలుడిని గవర్నర్ కుర్చీలో కూర్చోమని అడిగారు.

11ఏళ్ల బాలుడు తన తల్లిదండ్రులతో కలిసి గవర్నర్ అధికారిక నివాసం రాజ్‌నివాస్‌ను సందర్శించేందుకు వెళ్లాడు. ఆ సమయంలో కార్యాలయంలో ఉన్న బేడిని ఆ కుటుంబం కలిసింది. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించిన ఆమె స్వయంగా బాలుడిని తన కుర్చీలో కూర్చోమని అడిగారు. ఈ విషయాన్ని బేడి తన ట్విటర్ ద్వారా తెలియజేస్తూ బేడి కుర్చీలో బాలుడి కూర్చున్న ఫొటోలను పోస్టు చేశారు. ప్రతీ రోజు ఎంతో మంది చిన్నారులు గవర్నరు కార్యాలయాన్ని సందర్శిస్తారు. చిన్నారులను కొద్దిసేపు గవర్నర్ కుర్చీలో కూర్చొబెడతాం.. దాని వల్ల వాళ్లు స్ఫూర్తి పొంది.. ఏదో ఒకరోజు వాళ్లే ఎల్‌జీ అవుతారేమో. ఎవరికి తెలుసు? అని ఆమె ట్వీట్ చేశారు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com